# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*

**********************************************************************

TELUGU FINE ARTS SOCIETY



TELUGU FINE ARTS SOCIETY

తెలుగు కళా సమితి దీపావళి శుభాకాంక్షలు

**********************************************************************

దీపావళి కార్యక్రమం : NOV 16, 1985 (SEE PAGE 28) ; ఆనంద భైరవి విభావరి : NOV 24, 1985 (SEE P. ) ; సాహిత్య సదస్సు - ఈ సంచిక

**********************************************************************

Bulk Rate
US Postage

November 1985

Address Correction Requested

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న మాసపత్రిక

సంపుటి: 2 నవంబరు 1985 సంచిక: 11

## The Telugu Fine Arts Society, Inc.

(A Not for Profit Corporation)

77 Hillcrest Avenue, Morristown, N.J. 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees 1984 - 1986**

*President*
Dr. Rama K. Jonnada
(201) 267-1764

*Vice President*
Mrs. Bharathi Kondisetti
(201) 328-0759

Secretary
Mr. Ram A. Manchi
(718) 565-7543

*Treasurer*
Dr. Muralikrishna Akkapeddi
(201) 267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

*Educational*
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

Literary
Dr. K.V. Rao
(718) 886-4647

*Philanthrophic*
Dr. Raja Rao Bandaru
(201) 821-4268

*Social*
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292



Editor:
Dr. Kidambi Raghunath
1 Wood Lake Drive
PISCATAWAY, NJ 08876
(201) 463-0876


....


WE ACKNOWLEDGE WITH THANKS THE EDITORS OF ANDHRA JYOTHI WEEKLY AND WISDOM MAGAZINES FOR ALLOWING US TO REPRINT MATERIAL FROM THEIR MAGAZINES.


## మామాట:

పాఠకులకు, సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు. శ్రీమతి శోభా నాయుడు కార్యక్రమమయిన తరువాత ఈ ఆనంద భైరవి విభావరి బృహత్కార్యక్రమమును చేపట్టం. మీ యందరి సహాయ సహకారములతో ఈ కార్యక్రమం జయప్రదం గావలెనని ఆశిస్తున్నాను. ఈ రెండు సంవత్సరములలో సంస్కృతీ సంబంధమైన కార్యక్రమములను ఎలాంటి పొరపొచ్చెములు లేకుండా మన సమితి నిర్వహించింది. దీనికంతకూ మీ సుహృద్భావము ఎంతో తోడ్పడింది. ముందుకూడా ఇలాగే మీ సహాయం లభించగలదనియే ఆశిస్తున్నాను.

గత రెండు సంవత్సరములలో నా కర్తవ్య నిర్వహణలో ఎంతోమంది ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ సహాయం చేశారు. వారందరికీ కృతజ్ఞతలనందజేస్తున్నాను. రాబోవు ఎన్నికలలో మీరందరూ పాల్గొని ఇంకా ఎన్నో మంచి కార్యక్రమములను నిర్వహించగలరని ఆశిస్తున్నాను. ఈ అవకాశము కల్గించిన మీ కందరికీ ముఖ్యంగా నాతో సహకరించిన Board of Trustees కు కృతజ్ఞతలతో

— రామకృష్ణ జొన్నాడ —

విషయసూచిక


1. మామాట .... 2
2. ఆనంద భైరవి .... 3
3. బాలవాక్కు ... కథ ... కే. ఉదయిని .... 5
4. TELUGU JYOTHI - 20 QUESTIONS .. KV RAO .... 7
5. స్వదేశయాత్ర .... రాధికా శాస్త్రి .... 8,9
6. అమెరికాలో తెలుగు సంఘాలు: భవరాజు మూర్తి .... 10
7. ఉగాది మినీ కథల పోటీ .... 11
8. WORSHIP THE LORD ... PANDIT KANUMALLA .. 12
9. ఇన్స్పిరేషన్, సృష్టి ... పోలంకి హేమప్రభాకర్ .... 12
10. DEEPAVAL- FESTIVAL OF LIGHTS .. DAMA .... 13
11. అమెరికా ఇల్లాలి ముచ్చట్లు .... కిరణ్మయి .... 15
12. FOR TEENAGERS: DIKSHITULU ANDAVOLU ... 16
13. శ్రీకృష్ణ లీలలు .. ఒల్లూరి అన్నపూర్ణమ్మ .... 17
14. నిర్ణయం ... కథ ... శివలంక జగన్నాథశాస్త్రి ... 18,19,20
15. ప్రశ్నోపనిషత్తు ... సీయస్వీ మురళి .... 20
16. సర్వేజనా సుఖినోభవంతు ... సీయస్వీ మురళి ... 21
17. మీమీ .. గేయం .... నిరసన కన్నలు ... 21
18. S.P.D.A. DAMA VENKIAH .... 22,23
19. PROBLEM OF THE MONTH .... 22
20. ANSWERS TO 10 QUESTIONS .... 24,25
21. ANSWERS TO BRAIN TEASERS - 3 .... 25
22. BRAIN TEASERS - 4 .... 25
23. దీపావళి కార్యక్రమము .... 28
24. ముసుగు గర్వభంగం .. 14


**INDEX TO ADVERTISERS:**


DAMA VENKIAH .. 3; KAMLA .. 4; LAKSHMI ... 6; CORAL & JADE NOVELTY ... 7; SAKARIA ... 9; VRD ... 9; VEMPATY ... 10; PAUL RAJAN .. 11; SBI ... 11; GORTI ... 14; MANIKONDA .. 15; RK VIDEO .. 17; SHAMIANA .. 14; N. SETHIA .. 15; RAM KOLLURI .. 16; FLUSHING CARPET .. 19; NAGUBANDI ... 20, NEETHA CORALS .. 20; ALI ... 26, AIR INDIA .. 27.


ప్రముఖ శిల్పాచార్యులు శ్రీ G.L. నారాయణ, శ్రీమతి మణి నారాయణ శిల్పప్రదర్శన నవంబరు 16న మన దీపావళి కార్యక్రమములో ఏర్పాటు చేయుటకు సన్నాహాలు జరుగుచున్నవి. మీ యందరూ వచ్చి మన తెలుగువాడి శిల్పకళా నైపుణ్యమును చూసి, వారిని ప్రోత్సహించగలరని ఆశిస్తున్నాము ... తె. క. స.

మన తెలుగు కళాసమితి సగర్వంగా, సముత్సాహంతో సమర్పించు

# ఆనందభైరవి విభావరి

నవంబరు 24, 1985, ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు సమర్పణ
NEW BRUNSWICK HIGH SCHOOL AUDITORIUM, 1125 LIVINGSTON AVENUE
NEW BRUNSWICK, NEW JERSEY, 08902.

A: యస్.పి.బాలసుబ్రహ్మణ్యం, యస్.పి.శైలజ, గిరీష్ కర్నాడ్, కాంచన, కవిత, జంధ్యాల (దర్శకుడు), శాండిల్య, సీత పద్మరాజు (నిర్మాతలు), LIVE ORCHESTRA మరియు ఇంద్రజాల ప్రదర్శన: ప్రొఫెసర్ బి.వి.పట్టాభిరామ్:

కార్యక్రమం: 5-30 - 6.30 - తెలుగుపాటలు; 6.30-7.30 కూచిపూడి, భరతనాట్యప్రదర్శన,
7.00 - 7.15 - అల్పాహారం; 7.15-7.35PM ఇంద్రజాలప్రదర్శన; 7.35-8.35PM
తమిళ, కన్నడ పాటలు.

ప్రవేశము: పెద్దలు: $16, $12; పిల్లలు/విద్యార్థులు: $12, $8; మరియు $100 కు 4 టిక్కెట్లు (ప్రతి సీటూ రిజర్వు చేయబడ్డది. ముందే పిలవండి. కార్యకర్తల నెవరినయినా సరే. ఫోను నెంబరు ఈ సంచిక రెండవ పేజీలో నున్నవి. త్వరపడండి. ఈ సదవకాశమును వదులుకోకండి.

**Directions:** NJ Turnpike to Exit 9 to Route 18 North to Route 1 South*/GS Parkway South to Exit 130 to Route 1 South*/Verrazano – Narrows Bridge to Route 278 West to 440 South to Outerbridge Crossing to 287 North to Route 1 South*/287 N or S to Route 1 South*.
*On Route 1 South after Route 130 in New Brunswick first exit to Route 26 North (Livingston Avenue) – After 2nd light Left into 9th Street and find Parking Lot on Left.
*On Route 1 North from Trenton Exit to 26 N (Livingston Avenue) & follow above.


## SAVE TAXES

CONSULT

## DAMA VENKAIAH

FOR

- Tax Planning
- Accounting Services
- Tax Preparation
- Audit Representation
- IRA/KEOGH Plans
- Personal Financial Planning
- Deferred Annuities
- Tax Advantaged Investments
- Income Splitting Devices
- Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

(212) 762-7173

01845 1284

LOW COST QUALITY TERM PLANS

$100,000 INSURANCE

| MALE AGE | NO CASH TERM | LEVEL PREMIUM CASH VALUE TERM Premium | Age 65 CASH |
|---|---|---|---|
| 25 | 121 | 443 | 161,000 |
| 30 | 124 | 513 | 105,000 |
| 35 | 129 | 649 | 75,000 |
| 40 | 164 | 992 | 72,000 |
| 45 | 245 | 1371 | 57,000 |

NO COST PERMANENT INSURANCE

*Pay only 7/8 years
*Have full protection all along
*Get 3 to 4 times money back at 65
*Annual Premium $942 and up.

call DAMA VENKAIAH, (718) 762-7173
(718) 961-3654

NORTHWESTERN MUTUAL LIFE
QUIET COMPANY, MILWAUKEE, WISCONSIN

# KAMALA ENTERPRISES
## INDIAN GROCERY STORE
### (ROUTE 27)
### 251 FRENCH STREET
### NEW BRUNSWICK, N.J. 08901
### (201) 246-8262
### Y.S. MURTHY

- Full Line Of Indo-Pak And West Indies Groceries
- Gold (Bangles, Coins & Chains)
- Jewelry (Semi-Precious Stones, Crystal, etc.)
- Sarees
- Video Movies (Tamil Telegu,
- Malayalam & Hindi Movies For
- Rent From $1.00 A Day
- Fresh Vegetables Every Week Including Karive Paku

కరివేపాకు

- **OUR PRICES CAN'T BE BEAT**

CHECK OUT OUR "SALE PRICES" ON SELECTED ITEMS EVERY WEEK.

- ASK FOR OUR MONTHLY PAYMENT PLAN AT NO INTEREST.

**OPEN SEVEN DAYS A WEEK**
**RAIN OR SHINE**
**STORE HOURS:**

MONDAY THRU FRIDAY
10 A.M. TO 8:30 P.M.
SATURDAY & SUNDAY
8:00 A.M. TO 8:30 P.M.
Conveniently Located

# కమలా ఎంటర్ప్రైజస్
### (201) 246-8262
### శ్రీ వై.ఎస్. మూర్తి

- రకరకములైన పచారీ సామానులు, దినుసులు,
- బంగారు గాజులు, నాణెములు, గొలుసులు
- నగలు, పగడములు, ముత్యములు, గార్నెట్స్, క్రిస్టల్స్ మొదలగునవి
- చీరలు
- వీడియో సినిమాలు ($1/DAY)
- క్రొత్త కాయగూరలు
- కరివేపాకు
- సరసమైన ధరలు
- నాణ్యమైన సరుకులు

"తగ్గింపు ధరలు ప్రతివారం"

"వారంలో ఏడు రోజులూ"

*SPECIAL WITH THE FLYER*
*A Free 25 lb bag of rice or 22 lb bag of wheat flour for a purchase of $45 or higher in groceries.*

- KAMALA ENTERPRISES

INDIAN GROCERY STORE
(ROUTE 27)
251 French Street
New Brunswick, NJ 08901



## తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి 1985 మినీకథల పోటీలో రు. 250/-లు బహుమతి పొందిన రచన

తన నాలుగేళ్ల పాపతో ఒకావిడ బస్సులో వెళ్తుతున్నదిట. ఉన్నట్లుండి ఆ పాప అడిగింది "అమ్మా! మన పక్కింట్లో ఉన్న పిల్లి ఆడదా మగదా?" అని. ఏదో ఒక సమాధానం చెప్పకపోతే ఇంకా విసిగిస్తుంది అని ఆ తల్లి "మగదే. కాని బస్సులో అంత గట్టిగా అరవకూడదు" అని మెల్లిగా చెప్పిందిట. "ఆ పిల్లి మగదే అని ఎలా చెప్పగలవు?" అంది ఆ చిచ్చర పిడుగు అదే గొంతుతో. అంతే! ఆ బస్సులో అందరి చెవులతో పాటు కళ్లు కూడా అటు తిరిగాయట, ఆ చిక్కు ప్రశ్నకి ఎటువంటి సమాధానం వస్తుందో అన్న జిజ్ఞాసతో! "పిల్లికి మీసాలు ఉన్నాయి కదా మరి!" అందిట ఆ తల్లి కూల్‌గా.

మా అమ్మాయి నన్నూ సుబ్బారావుని కలిపి జాయింట్‌గా "మీ యిద్దరిలో ఎవరు బాగా చదివే వాళ్లు?" అని అడిగినప్పుడు ఆ తల్లికి ఉన్న సమయస్ఫూర్తి లేకపోవటంతో ఏం జవాబు యివ్వాలా అని తబ్బిబ్బు పడ్డాను.

సుబ్బారావు, నేను కలిసి బి. ఏ. వరకూ చదివాం. ఆ తరువాత నేను ఉద్యోగాల వేటలో హైదరాబాద్ వచ్చాను. ఉద్యోగం దొరికిన రెండేళ్లకి సీతతో నా పెళ్లి అయింది. యింకో రెండేళ్లకి లత పుట్టింది. ఆ తరువాత అయిదేళ్లకి సుబ్బారావుని కలిశాను-ఆఫీసునుండి యింటికి వస్తుంటే నా ముందు కారు ఆగింది. గంజి పెట్టిన తెల్లటి ఖద్దరు చొక్కా, నల్లటి టెరీ-వూల్ ప్యాంట్, ఆ రెండింటి మిశ్రమం లాంటి జుట్టుతో కారుదిగిన వ్యక్తిని సుబ్బారావు అని ఆనవాలు కట్టలేదు నేను. వాడే గుర్తుపట్టి కారు ఆపాడుట. ఈ పదేళ్లల్లోనూ వాడూ పదింతలు పెరిగాడు.. ఏవో కాంట్రాక్టులు.. వ్యాపారాలు.. వీడి చురుకు, చొరవ చూసి ఒకాయన పిల్లతో పాటు మీడియం సైజ్ ఫ్యాక్టరీ యిచ్చి పెళ్ళి చేశాడుట. అదుగో ఆ ఫ్యాక్టరీ చూసుకుంటూ ఏడాదిగా హైదరాబాద్‌లో ఉంటున్నాడుట. నా ఎడ్రస్ తీసుకున్నాడు వాడు. నా ఆఫీస్ ఫోన్ నంబర్ వాడి కాసియో వాచ్ మెమరీలోకి ఎక్కించాడు. వాడి కార్డు నాకు యిచ్చి "ఎవరు ముందు కలుస్తారో చూద్దాం!" అన్నాడు విడిపోయేముందు. వాడా మాట అన్నాడనే నాలుగు రోజుల తరువాత లతని తీసుకుని వాడి ఫ్యాక్టరీకి బయలు దేరాను.

మేం వెళ్ళేటప్పటికి సుబ్బారావు షాప్ ఫ్లోర్‌లో ఉన్నాడు సూపర్‌వైజర్‌తో మాట్లాడుతూ. వాడి మాటలు వింటే నాకు ఆశ్చర్యం వేసింది—యిన్ని విషయాలు ఎప్పుడు నేర్చుకున్నాడా అని. ఆ మాటే వాడితో అంటే నవ్వేశాడు. లత ప్రశ్నలు అడగటం మొదలు పెట్టింది. సుబ్బారావు లతను ఎత్తుకుని ఫ్యాక్టరీ అంతా చూపించాడు. అన్నీ సవిస్తరంగా వివరించాడు. అయిపోయాక వాడి రూంలోకి వెళ్లాం. నీట్‌గా దర్జాగా ఉంది వాడి రూం. దానికి తోడు ఎయిర్ కండిషన్డు కావటంతో ఫ్యాక్టరీలో తిరిగి వచ్చిన మాకు ఎంతో రిలీఫ్‌గా అనిపించింది. సుబ్బారావు ఫ్రిజ్ తీసి గోల్డ్ స్పాట్ సీసాలు బయటికి తీశాడు. రెండు గుక్కలు తాగాక అడిగింది లత ఆ ప్రశ్న "మీ యిద్దరిలో ఎవరు బాగా చదివేవాళ్లు?" అని. నాకు లత ఉద్దేశ్యం ఏమిటో అర్థం అయింది. తను హోం వర్కు చేయనని మొండికేస్తుంటే నేను, సీతా చెప్పేవాళ్లం "బాగా చదువుకుంటే మంచి ఉద్యోగం చేసి బాగా డబ్బులు సంపాదించవచ్చు" అని. అందుకనే ఏం చెప్పాలో అర్థంకాక అవస్థపడ్డాను నేను. సుబ్బారావుకి అర్థం అయినట్లుంది, నవ్వేశాడు. "స్మార్ట్‌గాళ్!" అని లత బుగ్గలు చిదిమాడు. "నేను మీ నాన్న దగ్గర కాపీ కొట్టి పరీక్ష ప్యాస్ అయ్యాను!" అని మళ్లీ నవ్వాడు. నేను నవ్వలేక నవ్వాను గాని లత మా యిద్దరి మధ్య ఉన్న అంతరాన్ని గమనించిందన్న అభిమానం, వాడు లోలోపల ఏమన్నా అనుకున్నాడా అన్న సంకోచం నన్ను ఆ తరువాత ముభావంగా ఉంచాయి. అందుకనే అనుకున్న దానికంటే ముందుగానే యింటికి బయల్దేరాను.

మేం బస్సులో యింటికి వస్తూండగా లత అడిగింది "నాన్నా అంకుల్ రూం సినిమా హాలులాగా అంత చల్లగా ఎలా ఉంది?" అని. నేను, నాకు తెలిసినంతవరకు ఎయిర్‌కండిషనర్ ఎలా పని చేస్తుందో చెప్పాను. "... అలా ఆ గదిలో ఉన్న వేడిని ఆ మిషన్ లాగి బయటకి నెట్టేస్తుంది. మనం వస్తుంటే ఎయిర్ కండిషనర్ వెనకాలనుండి వచ్చాం గుర్తుందా? ఎంత వేడిగాలి దాంట్లోంచి వస్తున్నదో గమనించావా?" అన్నాను. లత అదోలా తల ఊపింది. లత మొహంలో ఏదో మార్పు గమనించాను అప్పుడు నేను.

మేం యింటికి వచ్చేంగానే లత సీత దగ్గరకి పరుగెత్తింది. "అమ్మా! అంకుల్‌కి ఎంత పెద్ద ఫ్యాక్టరీ ఉందో తెలుసా? ఎంత మంచి కారు ఉందో తెలుసా? ఎంత పెద్ద ...." అంటూ మొదలు పెట్టింది. "అమ్మా! మరిచిపోయాను. అసలు ఆయన నాన్న దగ్గర కాపీ కొట్టారుట. అయినా సరే ఎంత డబ్బులు సంపాదిస్తున్నారో తెలుసా?" మీరు యిన్నాళ్లు నాకు అబద్ధాలు చెప్పారు అన్న ఫోజు పెట్టి అంది. నేనూ సీతా నవ్వాం. మా నవ్వులు చూసి ఉడుక్కుంది లత. "అసలు ఆ అంకుల్ ఏమీ పనిచెయ్యరు తెలుసా? చాలా మంది ఎంత కష్టపడి పనిచేస్తున్నారో వేడిలో! ఆ అంకుల్ మాత్రం చల్లటి రూంలో కూర్చుంటారు అంతే!" మేం నవ్వులు ఆపలేదు. లత కొనసాగించింది "అసలు ఎవరన్నా సుఖపడాలంటే యింకోళ్లని కష్ట పెట్టాలి".

నేను అప్రతిభుడినయ్యాను. నవ్వు ఆపి లత వంక చూశాను. ఎయిర్ కండిషనర్ ఎలా పని చేస్తుందో విన్నప్పుడు లత మొహంలో కలిగిన మార్పు మళ్లీ చూశాను. అలాగే తల ఊపుతూ అంది "అవును కదూ!" అని.

అవునా? కాదా? ఎయిర్ కండిషనర్ ఎలా పనిచేస్తుంది. మరి? తెలిసో తెలియకో అమాయకత్వంతోనో, ఆరిందాతనంతోనో లత అన్న మాటలలో నిజం లేదా?



# LAKSHMI PALACE

## HOUSE OF QUALITY PRODUCTS

## 103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006

### NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

*Deepavali Sale*

## దీపావళి తగ్గింపు ధరలు

చైనా సిల్కు చీరలు .................... $7.99

ముత్యాల దండలు .................... $9.95

పగడాల దండలు (మంచిరంగువి) ...... $12.00

CRYSTALS ... (One Gross) ....... $3.90

సరిక్రొత్త తెలుగు సినిమాలు (FOR ONE DAY) ... $0.99

కరివేపాకు, ఇతర తాజాకూరలు, పచారీ సామానులు, దినుసులు, సరసమైన ధరలకు 'సేల్ (SALE)' లో వున్నవి. సేల్ ఆఖరు తేదీ : <u>నవంబరు 24, '85</u>

*Last Date of Sale : Nov 24, '85*

## పాఠకులకు దీపావళి శుభాకాంక్షలతో

## నమస్తే

STORE HOURS: WEEKDAYS 5-8 P.M. SAT. 12-6 P.M. SUN. 12-5 P.M.

(201) 227-3564

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum every month 20 questions will be asked and answers provided in this issue. TFAS feels that both adults and youths will be benifited by these, and wishes that other readers/writers should come forward and contribute.

1. Is there anything like a newspaper museum ?
2. Which is America's first daily newspaper ?
3. Where on earth do we have highest concentration of millionares ?
4. What is India's contribution to the "world of mathametics" ?
5. Who discovered the "$\pi$" im mathametics and its value ?
6. Are there any poison frogs ?
7. Are there any fishes with tusks (like elephant, hippo, etc) ?
8. You know what is a "bird of paradise". What is "Greater bird of Paradise" ?
9. Amongst all the wild cats, which is most easily tamable ?
10. Where is the world's longest gas pipeline ?
11. Which is the best wool ?
12. Which is the oldest unchanged national flag in existance ?
13. During the last 24 years, many scheduled airlines have been hijacked, most of them (221 out of 241) have occured in US airports. Amongst the US cities which city and airport has the highest incidence ?
14. Who wrote M.A.S.H. (popular T.V) series ?
15. Which is the world's largest butterfly ?
16. Who discovered toothbrush and where ?
17. Where did the biggest theft of cash take place and when ?
18. Who are the top exporters of frogs' legs (as food) and who are top importers?
19. Which is the most endangered primate of all and where is it now ?
20. Who is known as "Michael angelo" of Medicine ?

For answers see page no. 24,25

**ధనియ-వాదాలు** డ్రైవింగ్ లైసెన్సులు యిచ్చే అధికారికి కృతజ్ఞతలు చెబుతూ ఒక లేఖ వచ్చింది. అది ఎవరు రాశారంటే క్రితం రోజు పరీక్షలో నెగ్గని భార్య తాలూకూ భర్త రాశాడు.

ఆచ్ఛాదనల్ని అనుమతించని దిగంబర సమాజం లిప్‌స్టిక్ వేసుకున్న కారణంగా ఒక సభ్యురాలిని తిరస్కరించిందట! ఔరా, మరీ చోద్యం?


# CORAL & JADE NOVELTY

80-35, 159TH STREET, JAMAICA. N.Y 11432

**INTRODUCING 22KT GOLD JEWELRY**

BANGLES: GOLD-PEARLS-MEENA
EAR RING-PENDANT-RING SETS
ALSO SETS IN PRECIOUS STONES
MANGALSUTRA WITH DIFFERENT STYLE PENDANTS
WIDE VARIETY OF EAR RINGS & WEDDING SETS

COME AND COMPARE OUR PRICES

OM PENDANTS WITH LAXMI, GANESH, HANUMAN, SAI BABA ETC
BABY RINGS & CHAINS
GENT'S RINGS & CHAINS
EAR RINGS OF VARIOUS STYLES INCLUDING JHUMKAS.

GOLD FOR CASH ONLY

**24 KT BANGLES & CHAINS**

NO PRICES ON PHONE PLEASE.

## FASHION JEWELREY SETS (G.P)

WITH RICE SHAPE PEARLS, COLORED CUBIC ZIRCONIA, CRYSTALS
SETS WITH SEMI PRECIOUS STONES & MANY NECKLACE DESIGNS.
OVER 100 DIFFERENT KIND OF EAR RINGS TO CHOOSE FROM.

OPEN 7 DAYS BY APPOINTMENT ONLY

**SHANTA BHAT** (718) 591 5154
APPROX. 3,5MLS FM HINDU TEMPLE, FLUSHING.

MAIL ORDERS ACCEPTED.

# స్వదేశ యాత్ర — 'స్వగతం' — శ్రీమతి రాధికా శాస్త్రి, RANDOLPH, NJ.

అది 'కనిష్క' విమానం దుర్ఘటన జరిగిన రోజు. ఆ ఉదయమే స్నేహితురాలు గాయత్రి మాట్లాడుతూ ఈ విషాద వార్త గురించి చెప్పారు. ఇక నాలో సంచలనం మొదలయింది. మామూలుగా విమానం ప్రయాణం అంటే గుండెదడగా వుంటున్న నేను, పిల్లలు మర్నాడు 'హర్షవర్ధన' లో ఇండియా వెళ్ళవలసి వుంది. అగ్నికి ఆజ్యం అన్నట్లుగా, దీనికి తోడు మేము పూర్వం వున్న ఊర్లోని మిత్రులు పిలిచి "రాధిక గారూ! ఇండియా వెళుతున్నారా?" అంటూ, నా భయం తెలిసిన వారవటం వల్ల అంతా బాగానే జరుగుతుంది, వెళ్ళిరండి' అని ధైర్యం చెప్పారు. పిల్లలూ అడిగారు 'DO WE HAVE TO GO MOM'.. అని.

ఇంట్లోని అతిథులు, ఇరుగు పొరుగు అమెరికన్ మిత్రులూ "Are you still planning to go! Hope everything is OK' అని అడుగడమూ... ఇంకా భయం..." అంత భయంగా వుంటే మానెయ్యి" అన్నారు శ్రీవారు. ఆలోచిస్తూ పడుకున్నాను. "ఇప్పుడు కాక ఇంకో పదేళ్ళ తర్వాత వెళ్ళినా ఏదైనా కావచ్చుగా.. ఆ విధాత వ్రాసిన వ్రాతను ఎవరు మార్చగలరు..." వెళ్ళాలనే తీర్మానించుకున్నాను... మనస్సు పరిపరివిధాల పోవడం ప్రారంభించింది. దేన్ని గురించి భయం. ఆందోళన... ఒకవేళ అనుకోని సంఘటన జరిగి చనిపోతే!.. 'చని' అంటే 'వదలి' అనే అర్థం గదా! నేను దేన్ని వదలి వెళ్తాను? నేనంటే రాధికా వ్యవహరించబడే ఈ దేహాన్నా! మరోటా? 'దేహం' అంటే 'దహింపబడేది' అనిగదా శాస్త్రం. అలా నశింపబడే స్వభావంగల యీ శరీరం కోసమా ఈ భయం, బాధ అంతా? నా యీ ప్రయాణం తాత్విక చింతనకూ, జ్ఞానాన్వేషణకు దోహదం చేసింది.

సరే! మధ్యాహ్నం మూడింటికి బయలుదేరాం. ఇంట్లో అతిథులు, హోరున వర్షం. మార్గమధ్యంలో ఒక బ్రిడ్జి క్రింద నీరు వరదలై DETOUR చేయవలసి వచ్చి, సాయంత్రం ఆరుగంటలకు చేరాం ఎర్‌పోర్ట్. ఎక్కడంతా నిర్మానుష్యం. సాధారణంగా Departure వేళకు రెండు గంటల ముందు నుండి కిటకిటలాడుతున్న AIR INDIA BUILDING సందడిలేకపోవడంతో మనస్సు అల్లాడటం మొదలెట్టింది. చూశావా! అందరూ ప్రయాణం cancel చేసుకున్నారు. నువ్వే బుద్ధి తక్కువ దానివి' అంటూ. తినబోతూ రుచి అడగడమెందుకు! లోపలకు టిక్కెట్టు వున్న ప్రయాణీకులు తప్ప మరెవ్వరినీ రానీయడం లేదు. లోనికి వెళ్ళి AI checking counter వద్ద వున్న అమ్మాయిని అడిగాను మనుష్యులు తక్కువగా వున్నారెందుకని. లండను నుండి రావలసిన విమానం 6 గంటలు ఆలస్యంగా వస్తున్నదని చెప్పింది. అక్కడ BOMB THREAT దీనికి జరిగిందట! నాతో మా స్నేహితుల బంధువు ఒకామె వస్తున్నారు. ఆమెకు తోడుగా మంచి ధైర్యవంతురాలిని ఎన్నుకున్నారనుకున్నాను.

రద్దీలేదు. checking counter వద్ద మావి, మా ఆంటీవి టిక్కెట్లు, PASSPORTS వగైరా చూపించాను సామాన్లు check చెయ్యడానికి. ఇంకా నా Baggage పూర్తిగా checking కాలేదు. speaker లో వినిపిస్తోంది. 'శాంతమ్మ' అనే వ్యక్తి SECURITY CHECK కోసం లోపలకు రావాలని. అది నేను తోడుగా వుండి తీసుకువెళ్ళే ఆమె పేరని checking counter లో అమ్మాయి చెప్పేవరకు తెలియలేదు. పెద్దవారిని పిన్నిగారనో, అత్తయ్యగారనో పిలవడమే గాని వారి పేరేమిటని అడిగే ఆచారం లేని మన సంప్రదాయానికి మనస్సులోనే జోహార్లు చెప్పుకుని ఆమెతో లోపలకు వెళ్ళాను సాయం చేయడానికని. ఆఫీసరు మంచివాడే. suitcase కి కట్టిన త్రాళ్ళు విప్పి, తాళం తీసి తెరిచాడు దానిని. ఏదో సన్నగా, గుండ్రంగా, పొడవుగా వున్న వస్తువు వాళ్ళ సెక్యూరిటీలో అడ్డుకుందిట. ఆవిడతో అదే అన్నాను. 'FLASK" ఏమోనమ్మా' అన్నారు. అన్నీ తీసి చూపించాం. సెక్యూరిటీ కంఠంలో అడ్డునిలిచింది అయిదారు ముఖాలేమీ కావు. అప్పడాల కర్ర!! చలువరాతిది. ముచ్చటగా వుంది. ఆఫీసరుకు దాని ప్రయోజనాలు సందర్భానుసారంగా రకరకాలుగా వుంటాయని వివరించాను. మళ్ళీ అతనే అన్నీ సర్ది తాళం వేసి మమ్మల్ని వెళ్ళమన్నాడు మర్యాదగానే. బయటపడి మళ్ళీ కౌంటరు వద్దకు నడిచాను మిగిలిన Baggage చెకింగ్ కని. మా శైలజను చూసి అర టిక్కెట్టు అంటే నమ్మలేక PASSPORT పరీక్షించింది AI అమ్మాయి. చూసి అంది 'YOU ARE BEATING US BY SIX DAYS' అని. ఆ తతంగం అంతా పూర్తి చేసుకుని పైకి వెళ్ళాం ఎదురుచూస్తున్న మా వాళ్ళ వద్దకు.

రాత్రి 1.30 A.M కు బయలుదేరే టైమని తెలిసింది. ఆంటీతో నాకేదో భయంభయంగా వుందని అన్నాను. ఆమె నిశ్చలంగా, "నాకేమీ భయంగా లేదమ్మా! వారికి అలా వ్రాసి పెట్టి వుంది. దైవం వారినందరినీ ప్రోగుచేసి అందులో (కనిష్కలో గూర్చి) కూర్చాడు. ఈశ్వరాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు." అని అన్నారు. 1.30AM కంతా విమానం బయలుదేరింది. రక్షకకవచాలు ఎలా ధరించాలో చెప్తున్నాది AIR HOSTESS. ఎప్పుడూ శ్రద్ధ చూపించని నేను ఈసారి ఏకాగ్రతతో విన్నాను. TAKE OFF సమయంలో అలవాటు ప్రకారం లలితా సహస్రనామం చదువుకున్నాను.

ఢిల్లీ చేరింది విమానం. 'అమ్మయ్య' అనుకున్నాను. ఇంతలో ఆగిన 5 నిముషాలకే TRANSIT ప్రయాణీకులందర్నీ తమతమ సామానులతో అర్జంటుగా దిగాలని చెప్తున్నాడు CAPTAIN. Lounge లో ఆఫీసరు నడుగుతే మామూలు కథే. BOMBSCARE. DELHI AIRPORT లో 8 గంటలు గడిపాం. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో పిలిచారు BOARDING కని. మా బస్సులో ఆంటీ రావడానికి వీలవలేదు. ఆమెతో కలిసి తరువాతి బస్సులో వెళ్ళవచ్చని నిలబడ్డాను. AI Ground staff ఒకతను చేతికర్రతో వచ్చాడు ముందర బస్సెక్కాలని. భయమేసి ఎక్కేశాను. లైనులో నిలబడ్డంలో ముందువారి చేయి కొట్టుకుని కదులుతూన్న మా రవి Baby TOOTH ఊడి రక్తం తెగ కారుతోంది. ఆ ఏడుపులో కూడా వాడు పన్నుని వెతికితీసి దాచమన్నాడు 'TOOTH FAIRY' కోసం.

బస్సు రెండు మైళ్ళు వచ్చి ఆగింది. మా విమానాన్ని అక్కడ నిలిపారు. Baggage అంతా నేలమీద వుంది. ప్రయాణీకులను వారి వారి Baggage ని Identify చేయమంటున్నారు. 'నేనెక్కడ పెట్టె ఏదని కనిపించిన వారందర్నీ అడిగిందట వెనకటికో అమాయకురాలు. అలాగే అయింది మా అవస్థ కూడా. 600 పెట్టెల్లో ఏదని వెతకడం! తొందరలోనే కనపడ్డాయి మా సూట్‌కేసులు. ఆంటీవి ఏ రంగులో వుంటాయో తెలియదు.

(8 వ పేజీ తరువాయి)

ఆమె యింకా రాలేదు. ఏం చేయడమా అని ఆలోచిస్తూ వుంటే ఒకతను వచ్చి విమానం ఎక్కేయ్యి అన్నాడు. నా పరిస్థితి తెలుసుకుని తను సహాయం చేస్తానన్నాడు పేరు తీసుకుని. 15 నిముషాలకు ఆవిడ వచ్చారు వర్షంలో తడిసిపోయి.

BOMBAY చేరేసరికి సాయంత్రం నాలుగయింది. మదరాసు విమానం పొద్దున్నే వెళ్ళిపోయింది. అదృష్టవశాత్తు AIR INDIA special flight ఏర్పాటు చేసింది. 'గోదావరి'లో మద్రాసు చేరుకునేసరికి సాయంత్రం 7.30 అయింది. మా స్నేహితులు మేము ఉదయం Flight లో రాకపోవడం వల్ల నిరాశతో యింటికి వెళ్ళి, ప్రతి అరగంటకూ AIRPORTను పిలుస్తూ, మేము వచ్చే వేళకు వాళ్ళు కూడా ఎదురుచూస్తున్నారు. CUSTOMS నుండి బయటపడి వారిని చూసేసరికి ప్రాణం కుదుటపడింది. ఆంటీని వారి బంధువులకు అప్పగించి తిన్నగా మద్రాసు రైల్వే స్టేషనుకు వెళ్ళాం. MADRAS-HOWRAH మెయిలు platform వదలడానికి 40 నిముషాల వ్యవధి ఉందని ANNOUNCEMENT విని త్వరగా లోపలకు వెళ్ళి ఉండుకున్నాం.

ఇంకా అయిపోలేదు కథ. రాత్రల్లా జాగారం చెయ్యాలి. పిల్లలతో, బోల్డు సామానులతో, విదేశీ సరుకు అని స్పష్టంగా తెలిపే TAGS, మొగదిక్కు లేకుండా ప్రయాణం చేయాలి విశాఖకు. రైలు ప్రయాణాలలో జరిగే దోపిడీలు వగైరాలను విని వుండటం వల్ల మేలుకువగానే వున్నాను రాత్రంతా. ఏలూరు ప్రాంతంలో ఒకతను లోపలకు వచ్చి check చేస్తున్నాడు ఆఫీసరులా. బట్టలు సామాన్యంగానే వున్నాయి. నా దగ్గరకు వచ్చి 'నేను CUSTOMS DEPT. వాడిని. check చెయ్యాలి' అన్నాడు. ఏదో ID చూపించాడు. 'నీ దగ్గర ఏ వస్తువులు వున్నాయో చెప్పు' అన్నాడు. ఇదే మొదటిసారి రైల్లో CUSTOMS checking అని ఎవరైనా అడగటం. అదే అన్నాను అతనితో. 'గత రెండు సంవత్సరములుగా జరుగుతోంది spot checking' అన్నాడు.

నా తెలివి ఉపయోగించాను. ఈ దేశంలో యింతకాలం వున్న అనుభవం వృథా పోలేదు. 'నేను నీకు ఏమీ చూపించను. అన్నీ AIRPORT లో CUSTOMS OFFICIALS చూసుకున్నారు. నీతో నాకు పని లేదని' చెప్పాను. అతను ఏమనుకున్నాడో ఏమో మాట్లాడకుండా వెళ్ళిపోయాడు. ఇదో క్రొత్త అనుభవం.

స్టేషనుకు మా తమ్ముడు వగైరా వచ్చారు. ఇంటికి చేరాం బ్రతుకు జీవుడా అనుకుంటూంటే, ఆ సాయంత్రం నా ఒక suitcase మీద BRITISHER ADDRESS చూసి కంగారు పుట్టింది suitcase ల మారకం జరిగిందేమోనని. తాళం తీస్తేనే గాని అది నాదో, కాదో తెలియదు. తాళం తీయడం నాకురాదు. మా తమ్ముడు పదినిముషాలు అటూ యిటూ త్రిప్పి మొత్తానికి తెరిచాడు. అది మా వాడి బట్టలపెట్టె. సూటుకేసుల మారకం జరగనందుకు దేవికి శత సహస్ర వందనాలు సమర్పిస్తూ మంచం వైపుకు నడిచాను ముందుగా కంచం వద్దకు రమ్మని అమ్మ పిలుస్తున్నా వినకుండా.

---

భర్త: "ఏమిటే యిది! తింటుంటే యిలా పలుకు పలుకుగా వుంది. సరిగ్గా వుడకకుండానే అవ్వకుండా దించేశావా?"

భార్య: "అవునండీ! ఇది రేడియోలో వస్తున్న సీరియల్ వంటకం. మిగతాది వచ్చేవారంకి పూర్తి అవుతుంది.

—ఎన్. రుక్మిణి, గుంటూరు

తెలుగు క్లాస్ జరుగుతోంది. టీచర్ వ్యాకరణం గురించి చెబుతున్నారు.

టీచర్: సవర్ణ దీర్ఘ సంధి గురించి వ్రాసుకోండి!

విద్యార్థి: సంధి ఏ యే దేశాలమధ్య జరిగింది సార్?

—టి. ఉమామహేశ్వరరావు, మైదుకూరు




*"You Only Need Experience, Established and Reliable Travel Service When You Fly, Why Not Try Us."*

FOR ALL YOUR DOMESTIC & INTERNATIONAL TRAVEL NEEDS PLEASE CALL

**RAMESH SAKARIA**

**FUTURES TRAVELS INC.**

IATA

ATC

Complete Travel Service

260 5th Ave., Suite 1206, NYC, NY 10001

**Office (212) 532-2180 • Res. (212) 343-1379 eve.**

Remember to Call Futures for Your Trip to Florida this Summer for Motel Accomodation



V R D  S Y S T E M S

CONSULTANTS

SPECIALIZES IN

IMS

CICS

IDMS

13 AGATHA DRIVE

EDISON

NEW JERSEY 08817

(201) 287-2189

## అమెరికా లో తెలుగు సంఘాలు -

— శ్రీ భావరాజు పరబ్రహ్మమూర్తి
PARSIPPANY, NJ.

"తెలుగు మాట్లాడుతాను గానీ, రాయడం, చదవడం రాదు. తెలుగు పాటలు, సినిమాలు బోరు," అంది ఈ మధ్యనే ఢిల్లీలో పెరిగి, అమెరికా వచ్చిన ఒక తెలుగమ్మాయి. మరికొంచెం మాట్లాడాక ఆ అమ్మాయికి తెలుగు మాత్రమే కాకుండా భారతదేశానికి సంబంధించిన వేమీ నచ్చవని తెలిసింది. జనం, దుమ్ము, లంచాలు -- ఇవన్నీ చూసి సెలవలకి మళ్ళెప్పుడూ ఇండియా వెళ్ళనని నిశ్చయించుకుందట.

ఇటువంటి వాళ్ళు ఎంతోమంది ఉంటారు. నిజానికి నాకు తెలిసిన చాలా మందికి అమెరికా వచ్చాక భారతదేశం, మాతృభాష మీద ఆసక్తి ఎక్కువయ్యింది. తెలుగువాళ్ళు కూడా ఎన్నో వూళ్ళలో తెలుగు సంఘాలు మొదలెట్టారు. సంగీతం, సాహిత్యం, నాటకాలు, పిల్లల కార్యక్రమాలు, తెలుగు బడులు, పత్రికలు, వనభోజనాలు, ఆటలు, దెబ్బలాటలు - ఇవన్నిటి కలయిక తెలుగు సంఘాలంటే! (కొద్దిమంది విమర్శకులు తెలుగు సంఘాలంటే దెబ్బలాటలూ-రాజకీయాలు మాత్రమే అంటారనుకోండి!)

"తెలుగు కళాసమితి" అసలు ఈ కీచులాటలూ-రాజకీయాల వల్లే ప్రారంభమయిందని నా అభిప్రాయం. వీటికి అతీతంగా వుండి, తెలుగు కళలు, సాహిత్యం, మనకు, మన పిల్లలకూ ముఖ్యం - అవే తెలుగు సంఘాలు చేయవలసిన పనులు అనే ఆదర్శాలతో తె.క.స. కు పునాదివేశారు రెండేళ్ళ క్రిందట. ఈ రెండేళ్ళలోనూ ఎంతో విజయవంతంగా జరిగిన అనేక కార్యక్రమాలను నేను వర్ణించనవసరం లేదు. రాజకీయాలు, సొంతలాభాలు వీలయినంత దూరంగా వుంచి, సంగీతం, నృత్యం, సాహిత్యం మొదలయిన కార్యక్రమాల మీదే వాళ్ళ శక్తిని వినియోగించారు. పిల్లలు ఉత్సాహంతో పాల్గొన్నారు. పాటలు పాడారు. నాటకాలు వేశారు. ఇండియా నుండి వచ్చిన కళాకారులను, సంఘకర్తలను, కవులను గౌరవించారు. కార్యక్రమముల తరువాత కమ్మని భోజనం పెట్టారు. వీటన్నిటితోనూ ప్రతినెలా ఆకర్షణీయంగా వెలువడుతోన్న "తెలుగు జ్యోతి"ని గురించి వేరే చెప్పాలా! ఇంత విజయవంతంగా రెండు సంవత్సరములు 'తెలుగు కళా సమితి'ని నడిపిన BOARD OF TRUSTEES కు నా అభినందనలు. వీళ్ళు ఎంతో బాధ్యతతో ప్రతి కార్యక్రమమునకు తమ విలువైన కాలాన్ని వినియోగించారు. రెండేళ్ళ క్రితం అనుకున్న ఆదర్శాలను 120% సాధించారు.

వీరితో పాటు 'తెరవెనుక' పనులు చేసిన వారెందరో వున్నారు. ఈ 'తెరవెనుక' వారి బాధ్యతలు ఎన్నికలపై క్రొత్తవాళ్ళు వచ్చినా తీరిపోవు. పోకూడదు. క్రొత్త BOARD OF TRUSTEES, పదవులు లేకపోయినా పని చేసేవాళ్ళు ఇప్పటిలాగే ఇకముందు కూడా ఒకరికొకరు సహాయపడుతూ తెలుగు కళా సమితిని అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నా. వీరినందరినీ గౌరవించడం, వీలున్నప్పుడు అభినందించడం, ప్రోత్సహించడం, మాటలలోనేగాక చేతలలో సహాయపడడం మనందరి విధి, బాధ్యతా!!!




"ఇడ్లీ ఇంత వుప్పుగా వుంది - కారణం ఏమిటి ?" అని అడిగారు టిఫిన్ తింటున్న అప్పారావు సర్వర్‌ని.
"ఈ ఇడ్లీలు మా శ్రమకు ఫలితం". అని సమాధాన మిచ్చాడు సర్వరు.

పాలవర్తకుడైన అప్పారావు కొడుకుకి పెళ్లిచేశాడు.
కొడుకు, కోడలిని దీవిస్తూ "మీ ఇద్దరూ పాలు నీళ్లలా కలిసి వుండాలి" అని దీవించాడు అప్పారావు.

**Krishna M. Vempaty**
ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates, Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS (PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

## TFAS- UGADI MINI STORY COMPETITIONS- REQUEST FOR CONTRIBUTIONS

## తెలుగు కళాసమితి ఉగాది - 1986 మినీకథల పోటీ నిర్వహణా నిధికై విన్నపము

1984 వ సంవత్సరములో, ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మ గారికి, 1985 వ ఉగాది సందర్భమున మినీకథల పోటీని నిర్వహించి, బహుమతులను పంచిపెట్టమని 3,600 రూపాయలను పంపించడమైనది. పోటీకి వచ్చిన 560 కథలలో 12 కథలకు ఒక్కొక్కటికి 250 రూపాయల ప్రకారం, ఆరింటికి 100 రూపాయల బహుమతులను శ్రీ శర్మగారు ప్రకటించారు. ఆ కథలను ఆంధ్రజ్యోతిలో ప్రచురించారు. ప్రతినెలా ఒక కథ క్రింద 'తెలుగు జ్యోతి' లో కూడా ప్రచురించటం మీకు విదితమే. శ్రీ శర్మ, ఆంధ్రజ్యోతి అధిష్ఠానవర్గము సహాయము వల్ల ఒక్క సంవత్సరములోనే మన తెలుగు కళాసమితి ఆంధ్ర దేశములో నలుదిశలా వ్యాప్తి చెందినది. వీరందరికీ మన కృతజ్ఞతలు.

1986 లో కూడా పై విధంగానే మరో పోటీని నిర్వహించవలెనని మన సమితి ఉద్దేశ్యం. ఇదే కాకుండా వ్యంగ్య చిత్రముల (రాజకీయాలు లేనివి) పోటీని కూడా నిర్వహించవలెనను అభిలాష. ఈ విధమైన బహుమతుల మూలంగా తెలుగు రచయితలను, చిత్రకారులను ప్రోత్సహించడములో మనం కూడా పాలుపంచుకున్నట్లవుతుంది. ఈ కర్తవ్య నిర్వర్తనకై మీరందరూ ధనరూపేణా సహాయము చేయవలసిందిగా కోరుతున్నాము. తలా ఓ $5, ఓ $10 కనుక ఇచ్చినట్లయితే ఒక నిధి ఏర్పాటై ముందు ఈ పోటీలను జయప్రదముగా నిర్వహించుటకు వీలవుతుంది. మీ శక్త్యానుసారము విరాళమిచ్చి ($10 కన్నా ఎక్కువ ఇచ్చినా సరే!) ఈ మంచిపనికై తోడ్పడండి. విరాళములను: checks to 'TFAS - SHORT STORY (UGADI-1986) COMPETITION' కని వ్రాసి, 'DR. MURALIKRISHNA AKKAPEDDI, 40 WHITEWOOD DRIVE, MORRIS PLAINS, NJ 07950' కు పంపండి."

"ఒక్క డాలరు బిళ్ళ పదింతలై పదిమంది అభివృద్ధికి తోడ్పడుతుంది.

"BE A GOOD SAMARITAN! HELP YOUR BRETHERN.


PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING & WEEKENDS APPOINTEMNTS AVAILABLE

You have a friend



FOR YOUR EVERY BANKING NEED

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

DEPOSIT ACCOUNTS
CHECKING ACCOUNTS
- Regular
- Business
- Money Market Account
INVESTMENT ACCOUNTS
- Money Market Certificates
- Certificate of Deposit

LOANS
Lines of Credit for
- Individuals
- Business
OTHER SERVICES
- Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.
"OUR SPECIALITY - BANKING BY MAIL"

ABOUT HINDU RELIGION

Venkat N. Kanumalla Ph.D.

## WORSHIP THE LORD

Q: Whom shall I worship?
A: Worship the Supreme Lord Nārāyana.
Q: Can I worship anyone else?
A: Yes, Certainly. You can worship Kesava, Mādhava, Gōvinda, Vishnu, Mādhusudana, Krishna Rāma, Narasimha and by any of the thousand names mentioned in Vishnu Sahasranāma.
Q: What if I worship anyother God who is different from Vishnu?
A: Nothing Wrong, but according to Bhagavadgita, Chapter 9, Verse 23, Lord Krishna says that those worshipping differet Gods with faith and devotion are actually worshipping Me, but in the improper way. So if you want to worship Him in the proper way, it is upto you.
Q: Whether it is proper or improper, I am getting my desires fulfilled eventhough I worship different Gods. So why should I worry?
A: Lord Krishna answers this question in Gita, Chapter 7, Verse 22, that whatever desires that are fulfilled by other Gods are actually sanctioned by Me only.
Q: But What about my faith and devotion which are very strong?
A: This is also answered by Lord Krishna (Gita, Ch. 7, Verse 21) that whatever faith and devotion you have developed for a particular deity are actually made steady by Me only.
Q: If so, Why is it that I have gone to other deities?
A: Gita, Ch.7, Verse 20, says that because you lost your discriminatory power and intelligence and also that you are propelled by materialistic desires, you have approached the other deities.
Q: Alright! What will be my future now that I am interested in other deity worship?
A: Gita, Ch.9,Verse 25 says that by worshipping the different deities you can go only to that that Dēva planets and by worshipping the Supreme Lord, you can go to Him.
Q: Well then, I am happy that I can go to Dēva Lōka. Why should I worry?
A: Gita, Ch.8, Verse 16 says that even if you reach the Brahma Lōka, you have to come back and take birth again in this materialistic world which is temporary and full of miseries and only if you can reach the Supreme Lord, then you need not take birth again.
Q: What will happen to me after death and what about all my different deity worship?
A: Gīta, Ch.9, verses 20 & 21 tell us taht you can enjoy the variety of happiness in Dēva Lōka until your virtuous fruitive activities are exhausted and then you will have to take birth again in this world.
Q: Alright, I am confused. What should I do?
A: Simply surrender to the Supreme Lord Nārāyana or You may call him Krishna, Rāma, or Vishnu. Shed off your egoism. Always think of Him and He will look after you here and hereafter. (Gita, Ch. 9, Verse 22)

Note: If you have any questions or doubts please write to the Editor. Pandit Kanumalla will gladly answer your questions. He is also willing to write on any aspect of Hindu Religion at the reader's request..........................................



పుష్పాల రాజేశ్వరి

## ఇన్‌స్పిరేషన్

ఎన్ని పూలు
వాడిపోయినా
కొత్త పూలను
అందిస్తూనే వుంటుంది
చెట్టు!
చీకటి
ఎన్నిసార్లు
వెలుగుని మింగినా
ప్రభాకరుణ్ణి
ప్రసాదిస్తూనే వుంటుంది
ఉదయం !!

## సృష్టి

ప్రణయ సంగమంలో
చెలియ నుదుట
ఉదయించిన
స్వేద బిందువు
సృష్టి మూలానికి
స్వాతి చినుకు !
సంధ్యా సమయంలో
కష్టజీవి కండల్లో
పుట్టిన చెమట బిందువు
సృష్టికి ప్రతి సృష్టిని
చేయగల "శక్తి"కి ప్రతీక !!

—పోరంకి హేమప్రభాకర్

# DEEPAVALI OR DIWALI

## THE FESTIVAL OF LIGHTS

DAMA VENKAIAH

One of the most important of Indian festivals is "Deepavali", (the festival of "rows of lights") also known as Diwali. This auspicious day falls in October-November and this year on NOVEMBER 12TH It is celebrated from two to four days in different parts of the country, and is the most widely observed of all Hindu festivals.

Like all Indian celebrations, there are many stories and legends attached to it, going back deep into the dawn of our civilization. Some of them are given below.

It is believed that it was on thsi day that Rama, the hero of the Ramayana, re-enetered the kingdom of Ayodhya with Sita, his wife, and brother, Lakshmana, after 14 years of exile. The beautiful Sita lit the first lamp of Deepavali and brought great joy and light into the land once again. The lights of Deepavali herald the dawn of Rama-Rajya, the rule of Rama, whose reign was an idyllic period when all good people thrived and the king submitted to the will of the people, bringing in an era of justice and righteousness, of peace and contentment. The celebrations remind us of Rama, the ideal man and king and, as on the day of his coronation, every village, town and city is lit up, symbolic of Rama's leading his people to the path of spiritual light and glory.

Diwali is also celebrated as Naraka Chaturdashi, the 14th day of the dark fortnight before the New Moon, when the demon Narakasura was destroyed. This demon of darkness and dirt ruled as king of Pragiyotishpura, in the east of India. He destroyed and harmed all good men and sages and even attempted to harm the gods, who rushed to Krishna for help. Krishna searched the nether regions, found the demon and destroyed him. In celebration of the destruction of ignorance and dirt, personified by the demon, men and women have an oil bath and wash and clean their homes, to cleanse them of the demon's existence, wear new clothes, eat and distribute sweets and visit and greet each other. In the South of India, this oil bath is known as "Gangasnanam", as it is considered as purifying as a bath in the Holy Ganga (River Ganges). People greet each other saying, "Have you had your Gangasnanam today?", another way of saying "Happy Deepavali"!

Diwali is also associated with the life of Krishna as a young boy. The people of Gokul, where Krishna spent his childhood, were being harassed by Indra, the king of the lesser gods, who brought forth thunder, lightning and storms to obtain their submission. When they complained to Krishna, he lifted Mount Govardhana and gave his people shelter under it, after which the cowheards of Gokul started worship the mountain which protected them, and gave up worship of Indra. Mount Govardhana is thus worshipped on Diwali day.

The main celebration of Diwali or Deepavali, however, is the lighting of lamps. In villages and towns, mud lamps filled with oil and cotton-thread wicks are lighted and their twinkle is a joy to behold. In cities, fire hazards have introduced electric lights, white and coloured, and even neon lights which, though brighter, are nowhere near as beautiful as the flickering mud lamps, the "divas".

The lights lit on Diwali day symbolise the spiritual light pervading the earth by the destruction of ignorance and dirt, and therefore this is a festival universally observed with great eclat. The whole country is ablaze with light, symbolising man's eternal quest for knowledge, wisdom and enlightenment.

Homes are cleaned and washed and colourful "rangoli" designs are drawn on the floor by the women of the houses, each vying with the other in elaborate and artistic designs.

A modern innovation is the firing of crackers at Diwali which results in the pollution of the environment, through smoke and noise, but these crackers afford much joy (and much danger!) to young people, who would not miss the fun for anything. Another innovation of this century is the exchange of greeting cards and gifts as observed at Christmas time in other parts of the globe.

Whatever the mode of celebration, the underlying idea behind Deepavali is the triumph of good over evil, of the light of knowledge over the darkness of ignorance and dirt, of the rememberance of the inner lights of spiritual strength, symbolised by the lighting of lamps, to guide humanity through the rest of the year.

WITH THE BEST COMPLIMENTS FROM:

V E N K A T A S. G O R T I

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403

01845 1284

*SHAMIANA*

**SHAMIANA SWEET CENTER**
*DIV. OF MAYA OVERSEAS FOOD INC.*

**72-27 37TH AVE.**
**JACKSON HTS. N.Y. 11372.**

**SWEETS, SNACKS & SAVOURIES OF INDIA AND PAKISTAN**

**CONTACT MRS. MODI FOR SPECIAL PRICES ON BULK PACKINGS OF SWEETS, SAMOSAS(ALL TYPES), AND OTHER SAVOURIES FOR *TFAS* READERS.**

(718) 458-8512

***MAIL ORDERS PROMPTLY EXECUTED.***

# బూరుగ గర్వభంగం

బలవంతులతో దుర్బలులెప్పుడూ పోటీపడకూడదు. పెద్ద రాయి కింద చెయ్యి పెట్టకూడదని అనుభవజ్ఞులు చెబుతుంటారు.

హిమవత్ పర్వతం మీద ఒక పెద్ద బూరుగు వృక్షం వుండేది. ఓ సారి నారద మహర్షి ఆ దారిన వెడుతూ మధ్యలో బూరుగువృక్షం కనపడితే అక్కడ ఒక క్షణం ఆగి "బూరుగా! ఈ హిమవత్ పర్వతం మీద ఇన్నాళ్ళ నుంచి వున్నావు! ముదురు కొమ్మలతో, మూలబలంతో ఠీవిగా నిలబడ్డావు! నీ అంత పొడుగూ, వైశాల్యం కలిగిన చెట్టు మరేదీ లేదక్కడ! ఎన్నో పక్షులు నిన్నాశ్రయించి జీవిస్తున్నాయి. గాలికి అన్నిచెట్లూ కూలి పోతాయి కదా! నువు ఇన్నాళ్ళూ కూలకుండా ఎలా వున్నావు? నీకూ వాయుదేవుడికీ ఏదైనా చుట్టరికం వుందా? లేకపోతే అతడు దయతలిచి పోన్లే. పావంకదా అని నిన్ను రక్షిస్తున్నాడా? ఏమిటి రహస్యం?" అని అడిగాడు.

బూరుగువృక్షం ఆ మాటలకు ఉబ్బితబ్బిబ్బయింది.

"మునీంద్రా! తెలియక మాట్లాడుతున్నావు! నా బలం ముందు వాయుదేవుడెంత? అతగాడి బలం నా బలంలో పదోవంతుకు కూడా రాదు" అంది కొమ్మలు విదిలిస్తూ గర్వంగా.

నారదుడు చిన్నగా నవ్వి, "అమ్మమ్మ! అంత మాటనకు. వాయుదేవుడు తలుచుకున్నాడంటే కొండలే కూలిపోతాయి. ప్రభంజనుడంటే సర్వాన్నీ చక్కగా విరిచేవాడని అర్థం! తెలిసిందా!" అన్నాడు.

"అదేమో నాకు తెలీదు. నా మొదలూ, కొమ్మలూ చూశావా! ఎంత బలంగా వున్నాయో చూడు. నన్ను తాకితే అతనికున్న ప్రభంజనుడనే బిరుదు కాస్తా పోతుంది" అంది బూరుగు.

"సరే! జాగ్రత్త నీ కొమ్మలూ, రెమ్మలూ! వస్తా" అంటూ చిరునవ్వు నవ్వి బయల్దేరాడు నారదుడు.

సంగతంతా చిటికలో అందించేశాడు వాయుదేవుడికి.

అతడు రానే వచ్చాడు.

"ఏమే బూరుగా! ఏం వాగావు!? మళ్ళీ అను! నిన్ను తాకలేనా? పడగొట్టలేనా? నా ఆటలు నీ దగ్గర సాగవా — నీకు చేటుకాలం వచ్చింది. మాటలెందుకు కాచుకో" అన్నాడు కోపంగా.

"తేలిగ్గా మాట్లాడకు! లోకంలో వున్న అన్ని వృక్షాలతో పాటే నన్నూ చూస్తున్నట్లున్నావు" అంది శాల్మలి.

శాల్మలి అంటే బూరుగు వృక్షం.

పకపకా నవ్వాడు వాయుదేవుడు. "ఓహో! ఏం గర్వం! అన్ని వృక్షాలలాంటిదానవు కాక నీకేం కొమ్ములు మొలిచాయా? బ్రహ్మదేవుడు నీ నీడలో నిలబడ్డాడన్న గౌరవం కొద్దీ నిన్ను ఏం చెయ్యకుండా ఇన్నాళ్ళూ వదిలేశాను. అందుకే ఇప్పుడిలా పొగరెక్కి మాట్లాడుతున్నావు.

"ఇప్పుడు పనిలో వున్నాను. రేపు తేల్చుకుందాం బలాబలాలు!" అని విసవిస వెళ్ళిపోయాడు.

వాయుదేవుడు వెళ్ళిపోయాక బూరుగువృక్షానికి భయం పట్టుకుంది.

'అయ్యో! మహాబలుడైన వాయుదేవుడితో ఎరగకపోయి విరోధం తెచ్చుకున్నానే! రేపు నా గతేమిటి? నారదముని మాటలు వినకపోయాను కాదు!' అని ఆ శాల్మలి విచారించింది

మరుక్షణం మళ్ళీ కొంచెం ధైర్యం తెచ్చుకుని, 'మహా వాయుదేవుడొస్తే ఏం చేస్తాడు? కొమ్మలూ రెమ్మలూ విరిచేస్తాడు! ఆకులు రాల్చేస్తాడు! అంతేగా! ఆ పని నేనే చేసేసుకుంటే ఇంక అతనేం చేస్తాడు. ఓడిపోయినట్టేగా' అనుకుని ఆ రాత్రి తీరికగా కూర్చుని ఆకులూ, కొమ్మలూ, రెమ్మలూ రాల్చేసుకుని మోడై నిలబడింది శాల్మలి.

తెల్లవారింది.

భయంకరంగా ధ్వనిచేస్తూ ప్రతిజ్ఞ తీర్చుకోడానికి వచ్చాడు వాయుదేవుడు.

శాల్మలిని చూసి పెద్దగా నవ్వుతూ, "నా పని నువ్వే చేసేశావే! మంచిది. ఇంక బుద్ధి తెచ్చుకో! ఒళ్ళు దగ్గర పెట్టుకుని బ్రతుకు. నువ్వేకాదు నీ బంధువులందరికీ కూడా చెప్పు" అని హేళన చేసి వెళ్ళిపోయాడు. శాల్మలి సిగ్గుతో తల వంచుకుంది.

## అమెరికాయిల్లాలి ముచ్చట్లు:-5

కిరణ్మయి, HASBROUCK HEIGHTS, NJ

ఈ మధ్య యింకోరకమయిన భయమూ పట్టుకుంది. రాను రానూ పెరిగే వయస్సే కానీ, తగ్గేది కాదు కదా. ఇక్కడి వ్యవహారములను బట్టి చూస్తుంటే ఇంక పదేళ్ళలో మా ముగ్గురు పిల్లలకూ పెళ్ళిళ్ళయి ఎవరి దారి వారు చూసుకునేటట్లున్నారు. అలా అనుకుంటూండగానే RETIREMENT, SOCIAL SECURITY వయస్సు రానే వస్తుంది. ఆతరువాత ఏం చేయడం!!! ఇప్పుడైతే ఒక ఆశవుంది. ఇండియా వెళ్ళి వుండొచ్చు కదా అని. కానీ, మొన్న మే ముందరమూ అక్కడకు వెళ్ళినప్పుడు మనుష్యుల లోని తేడా కొట్టొచ్చినట్లు కనిపించింది. ఆఖరుకు దగ్గర బంధువుల్లూ స్నేహితులలోనే. అవ్వన్నీ వారినని ఏమి లాభం. వాళ్ళ కష్టాల్లో పాలు పంచుకుంటూ వున్నామా! లేక వారికి మాట సహాయం చేస్తున్నామా? అప్పుడప్పుడు ఏదో డబ్బు పంపించినంత మాత్రం అయిపోతుందా? ఏదంతా BUSINESS వ్యవహారంగా వుంటోంది. వాళ్ళకు వాళ్ళ ఫ్రెండ్స్, కష్టాల్లు అనుభవాలు వగైరా. ఏదో రెండురోజులు సరిగ్గా మాట్లాడుతారుగానీ, ఎల్లకాలమూ అక్కడే వుండాలంటే వారికే చిరాకే! మనం ఈ దేశానికి వచ్చి ఎక్కడలేని ప్రపంచజ్ఞానమూ, COMMON SENSE, THINKING POWER, నిక్కచ్చితత్వం (ఈ పదం ఉందా! లేక నా క్రియేషనా!) అలవరచుకున్నాం కదా. అందుకని అక్కడ పుట్టిపెరిగిన వాళ్ళమయినా, వారు చేసే కొన్ని పనులు ఎబ్బెట్టుగానూ, అవకతవకగానూ కనిపిస్తుంది. మనమెందుకులే అని ఊరుకుంటామా!! ఊహూ!! అడక్కుండానే సలహాలిస్తాము. ఆ సలహాలను పాటించి, ఆచరణలో పెట్టే స్థోమత వుండొద్దూ వారికి!!! మనకు తెలియకుండానే మనం మన చుట్టూ ఒక గిరి గీసుకుని అందులోకి ఎవర్నీ (అంటే నా అన్న వాళ్ళని) రానివ్వకుండా చూసుకుంటున్నాం. వారికీ మనకూ దూరం పెంచుకుంటున్నాం.. అక్కడి పరిస్థితులు అక్కడవే అని ఊరుకుంటూనే బాగుంటుంది. ఇంకో ఇరవై యేళ్ళకు పై తేడాలు పెరుగుతాయి. ఇంకా ఎక్కువవుతాయి. మరి ఇక్కడే వుండిపోవడానికి ప్రయత్నిస్తే, ఎక్కడ వుండాలి? మిగతా దేశస్థులకేమో వారి వారి DEVELOPMENTS, HOUSE COMPLEXES. మనకేమో ఏవీలేవే! ఈమధ్యలో రెండునెలల నుండే ఒకే ఆలోచన్ను. మా వార్నడుగుతే, ఇప్పుడు నుండి ఆలోచన్లెందుకు! ఆ సమయమాసన్నమయినప్పుడు ఆలోచిద్దాంలే అంటారు. మరి మీ యందరి ఆలోచన్లేమిటో! మనలాంటి తెలుగు సంఘాలేమైనా సహాయం చేయగలవా? లేక ఎవరికి వారే యమునా తీరేనా!!! ఏదో వాగేస్తా. వచ్చేనెల మరికొన్ని PHILOSOPHICAL THOUGHTS చెప్తాగా. PROBLEMS ఎన్నో చెప్తా: SOLUTIONS గురించి అడక్కండి. బాగుండదు. . .

(ఇవన్నీ కేవలం కల్పితం — కిరణ్మయి).

Century 21

REALTOR® MLS

**ANN CAIAZZO REALTY, INC.**
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

- Buying a home
- Selling a home
- Commercial and Investment property
- Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

**N. SETHIA (N.Y.), INC.**

IMPORTERS OF BURLAP & HEMP
EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

***Vivek Bendre***
VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704
NEW YORK, N.Y. 10017
TEL: 212/557-1114/15/54
TLX: WU 128250

FOR TEENAGERS --- AND OR YOU TOO.%%%% WHO IS FASTER? ----- YOU OR YOUR COMPUTER??????????

It is all bout an incident, though small, is great in significance. And this happened in Germany a couple of centuries ago. The scene was the class room of Grade Five. The math teacher entered the class ostensibly to teach mathematics. But, she had an urgent letter to write-- who knows to whom? In order to engage the students, she thought of giving a tough problem and she asked them to add up the numbers from 1 to 100. She thought that they would take a long time to arrive at the correct answer and she could finish her letterwriting.

But, in less than a minute, she was interrupted by a student who came up with an answer. And it was a boy with the correct answer. The teacher was flabbergasted with the quickness and wanted to know how he did it. The method he adopted was amazing. He only put down on his slate, 1,2,3,4,....97,98,99,100. He added up the first and the last number which gave him 101. The second and last but one number when added gave him 101. Then, he added the third number from top and its counterpart from the bottom. That too gave him 101. He, then rightly concluded that he would be getting the same 101 for 50 times. So, the final answer was 50 times 101, which is 5050. By now you might have realized that your calculator cannot solve this problem in such a short time. I am sure you are eager to know the name of the smart kid. He was none other than GAUSS, the greatest mathematician of his time.

This method is not limited to the first 100 numbers only. It can be extended to any large numbers you like. It may be from 1 to 200 or 1 to 300 or even 1 to 1000. There is no limit. You need not have to start from the beginning only. You can start with any number and end with any large number for addition. The only rule is that they must be consecutive numbers. The same method can be applied either in case of even numbers or odd numbers, the rule being the same as above. The greatest hurdle is with the Prime numbers which still remain an enigma even to the greatest of mathematicians of today... and I am not talking of computers. I leave you and the computers to grapple with Prime numbers.

... Mr. VENKATA DIKSHITULU ANDAVOLU

( The author taught mathematics for 34 years in Hyderabad and is at present in Irvington, NY with his son and our member, Dr. Rao H. Andavolu. Our thanks are to his interest in JYOTI)

INVESTING IN STOCKS, BONDS & TAX SHELTERS

RAM KOLLURI

CERTIFIED FINANCIAL PLANNER

**CAN HELP YOU TO CONSTRUCT AND MANAGE AN INVESTMENT PORTFOLIO TO SUIT YOUR FINANCIAL OBJECTIVES.**

PLEASE CALL (609) 683-4488

KOLLURI FINANCIAL CONSULTANTS, INC.
234 NASSAU STREET, PRINCETON, NJ 08542.

# శ్రీకృష్ణలీలలు - మద్దిచెట్లను కూల్చుట

- శ్రీమతి ఆట్లూరి అన్నపూర్ణమ్మ
BRIDGEWATER, NEW JERSEY.

కృష్ణుని బాల లీలలన్నియూ రాక్షసుల శాపవిమోచనములే. అట్టి లీలలలో చేరిన మరొక శాపవిమోచన కథ.

యశోదమ్మ యింటిలో పరిచారకులు ఎంతమంది యున్ననూ ఇంటి సంప్రదాయము ననుసరించి ఇల్లాలే పాడిపంటలను స్వయముగా చూచుకొనును. పాలు కాచుట, తోడంటు వేయుట, పెరుగు చిలుకుట, వెన్న తీయుట, వాటిని భద్రపరచుట తానే చేయుచుండును.

ఒకనాడు బ్రహ్మ ముహూర్తమున (తెల్లవారుఝామున 3గం॥ నుండి 5గం॥ వరకు) లేచి కాలకృత్యములను తీర్చుకుని స్నానమాచరించి, వుట్టి మీదగల పెరుగు కుండ తీసి కుదురులో బెట్టి, దైవ సంబంధమైన పాటలు పాడుచు కవ్వముతో పెరుగు చిలుకుచుండెను. ఇంతలో చిన్ని కృష్ణుడు గంతులు వేయుచూ అమ్మ పైటచెంగు లాగెను. అమ్మ బుజ్జగించి, నిద్ర పొమ్మని చెప్పిననూ వినక, నంగి నంగి పలుకులతో ఆకలి అని ఏడ్వ మొదలిడెను. తల్లి మనసు కరిగి, వడిలో చేర్చుకుని పాలివ్వ మొదలిడెను. ఇంతలో లోపల పాల కుండల శబ్దము రాగా పిల్లి ఏదైనా ప్రవేశించినదేమో నన్న కంగారుతో బిడ్డను వడినుండి దింపి తొందరగా లోనికేగెను. చిన్నికన్నయ్య అమ్మ తనకు కడుపు నిండుగా పాలివ్వలేదను నిరాశచే చిలుకుచూ యుండిన పెరుగు కుండను బ్రద్దలు కొట్టి, పైన తేలిన వెన్నను బాగా తిని బయటకు పరుగెత్తెను. యశోదమ్మ వచ్చి చూడ పెరుగు కుండ బ్రద్దలయ్యెను. వెన్న లేదు. కృష్ణయ్య లేడు. ఎంత వెదకినను కానరాడాయెను.

బయటకు వచ్చి ప్రక్కవారల నడుగ, వారు మాకు తెలియదనిరి. ఎచటకు వెళ్ళెనో యేమోనని కంగారుగా ఇల్లిల్లూ వెదుకగా, ఒక యింటిలో రోలుపైకెక్కి, వుట్టి మీదగల వెన్నకుండ తీయుట జూచి, "ఓరి దొంగా! ప్రతిదినం నీవీ విధముగా వెన్న దొంగిలించుచుంటివా! గోపికలు ఎంత చెప్పినా నేను నమ్మలేదు. ఇక నిన్ను దండించవలెను. క్షమించరాదు." పెద్దింటి బిడ్డ దొంగగా మారినాడన్న పేరు తల్లిదండ్రులకే గాక, వంశమునకే అప్రతిష్ట వచ్చును అని ఆవేదన పడుతూ త్రాటిని తీసుకుని రోటి వద్దకు వెళ్ళెను. కృష్ణయ్య ఆమెకు చిక్కక, అటూయిటూ పరుగెత్తి ఎట్టకేలకు, ఆయాసములో రొప్పుచున్న తల్లికి చిక్కెను. చేతికి చిక్కిన బిడ్డను కొట్టుటకు చేతులురాక, ఇంటికి గొని తెచ్చి పెద్ద త్రాటితో రోటికి గట్ట ప్రయత్నించెను. త్రాడు చాలనందున, ఇంకొక త్రాడు తెచ్చి ముడి వైచిగా అది చాలలేదు. చివరకు ఏదో విధముగా ఒక ముడి వైచి చిన్ని కృష్ణుని రోటికి గట్టి వైచి లోనికి వెళ్ళెను. ఇంతలో కృష్ణుడు ఆ రోటిని ఈడ్చుకొనిపోయి దొడ్డిలో గల రెండు పెద్ద మద్దిచెట్ల మధ్య యిరికించెను. తల్లి, చిన్న బిడ్డడు ఏమి చేయుచున్నాడోయని చూడగా ఆ రోటిని కృష్ణుడు లాగెనో లేదో ఒక్క వూపుతో ఫెళ్ళున మద్దిచెట్లు వ్రేళ్ళతో కూలి నేలపైబడెను. ఆ శబ్దమును వ్రేపల్లె వాసులందరూ విని, పరుగున వచ్చిరి.. యశోదమ్మ గుండె ఝల్లుమనెను. త్వరగా వెళ్ళి బిడ్డ కట్లు విప్పి, చంకన పెట్టుకుని, "నా చిన్ని తండ్రీ భయపడితివా? నేనెంత దురాత్మురాలను. పెద్ద గండము తప్పినది" అని బుజ్జగించుచూ, గుండెల కదుముకుని ఏడ్చుచుండ, ఇద్దరు దివ్యపురుషులు వచ్చి గోపాలునకు నమస్కరించి "స్వామీ! మేము కుబేరుని తనయులము. నలకూబరుడు, మణిగ్రీవుడు అను పేర్లు గలవారము. నారదముని శాపవశాత్తు, మేమీ వృక్షములమీద నివసించుచుంటిమి. ఈనాటికి శాపవిమోచనమాయెను" అని దేవదేవుని స్తుతించి అంతర్ధానమై పోయిరి. ఈ విచిత్రమైన మాటలకు గోకుల వాసులు దిగ్భ్రాంతులై, ఆశ్చర్యానందములు పెల్లుబుక, కృష్ణుని దైవత్వమును కన్నులారా తిలకించియూ మాయకు బద్ధులై కృష్ణుడు మన నంద, యశోదమ్మల బిడ్డడు, మన గొల్లపిల్లవాడు, మన మిత్రుడు అను భ్రాంతికి లోనై మసలుచుండిరి.

కలికాల మహాత్మ్యమున ఈనాడు కృష్ణలీలలనెందరు నమ్మెదరు? లేనిపోనివి ఆపాదించి పరమాత్మనే విమర్శించుటకు తర్కమునకు దిగుచున్నారు. ఆ కృష్ణ పరమాత్మ బాహ్యమున వెన్నదొంగ కానీ, అంతరార్థమున మహా చిత్తచోరుడు.

**Now We Do on the Premises**
Professional quality transfer of VIDEO TAPE through

**DIGITAL SYSTEM**
From PAL (for India/Pakistan) to NTSC (for U.S.) or NTSC to PAL

• NO FLICKERING • NO COLOR DROP
• COPY AS GOOD AS THE ORIGINAL
Transfer done within 24 hours
at Very Competitive Rates

*Also Now Available Video Movies in PAL System*




Ask for Belani
**R.K. VIDEO DUB INC.**
60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377
(718) 639-2881 • (718) 779-5144 (Near Deluxe Cinema)
SHIPPING CHARGES REIMBURSED

# నిర్ణయం - శివల జగన్నాథరావు

ఈదురు గాలి ఆ చెవిలోంచి ఈ చెవిలోకి కొడుతోంది. చెట్ల ఆకులు గాలికి వజవజ వణుకుతున్నాయి. ఆకాశం చిన్న మబ్బుపట్టి వున్నది. చంద్రుడుకి చలివేసే మబ్బు దుప్పటి కప్పుకు నిద్దరపోతున్నాడులా వుంది. ఎక్కడా దృశ్యం లేదు.

ఊరికి ఒకవేపున. దట్టంగా పరిచిన దరిద్రంలా పూరిపాకలు కుప్పలుగా వున్నాయి కుళ్ళు కాలువలు, చెత్తాచెదారంతో పాకల పతనావస్థ మరింత బహిర్గతం అవుతోంది. ఈదురుగాలి అటు వూళ్లో మేడల్లోని ఆసాములీన్ని. ఇటు పాకల్లోని జనాన్ని ఒక్కలాగే జోకొడ్తోంది.

చీకటి వచ్చిగా వ్యాపించిన పాకలమధ్యనించి. మట్టినేలమీద మెత్తటి విశ్శద్దిపు అడుగులతో ఒక వ్యక్తి నడుస్తున్నాడు. నాలుగు పక్కలీన్ని జాగ్రత్తగా పరికిస్తున్నాడు. దూరంగా కుక్క అరుపు వినిపిస్తే వులిక్కిపడుత్తూ, ఆగి ఆగి వెళ్తాన్నతను ఒక పాక దగ్గరాగిపోయాడు. ఆ పాకకి వున్న ఒక్క కిటికీ రెండు తలుపుల్లో ఒకటి వేసి వుంది లోపలికి. ఒకటి కొంచెం వారగా వుంది. ఆ కంతలోంచి లోపలికి చూశాడు.

లోపల చిన్న చిమ్నీ దీపం ఓ మూల కూచుని. దాని గుడ్డి వెలుతురుని ఆ గది అంతటికీ దాని శాయశక్తులా పంచుతోంది. గది మధ్యన ఒక నులక మంచం మీద. బొంతల్లో రెండేళ్ళ పిల్లవాడు నిద్ర పోతున్నాడు. మంచం దిగువున తాటాకు చాప మీద. బొంత పర్చుకుని. దుప్పట్లో రెండు శాల్తీలు ఒకటయి వున్నాయి. ఆ గదిలో వాళ్ళు ముగ్గురే కనిపిస్తున్నారు.

పాక యివతల నిలబడి. కిటికీ రెక్కసందులోంచి లోపలికి చూస్తున్న వ్యక్తి. తలుపు దగ్గరికి వెళ్ళి. తలుపు తెరిచే ప్రయత్నం చేశాడు లోపలినించి. పెట్టిన గడియ వూడింది నింపాదిగా తలుపు తోసి. అడుగులో అడుగేస్తూ లోపలికి వెళ్ళాడు. క్షణం వూపిరి బిగపట్టాడు.

చాప మీద ఆమె కదిలింది. చేతులు చాపి. ఒళ్ళు విరుచుకున్నప్పుడు. నగ్న స్తనద్వయం బరువుగా కదలింది. ఆమె కళ్ళు తెరవకుండానే మళ్ళా దుప్పట్లో అతడిని కరుచుకుపోయింది.

ఎక్కడో ఓ కుక్క అరుపు. అవతల కీచురాళ్ళ మోత. ఈదురు గాలి రొదరొద. ఆ వ్యక్తి మంచంమీదకి ఒంగాడు ఒడుపుగా పిల్లవాణ్ణి తీసుకున్నాడు. అడుగులో అడుగేస్తూ అవతలికి వెళ్ళి చీకట్లో కలిసిపోయాడు.

కీచురాళ్ళమోత పెరుగుతూనే వున్నాయి.

ఈదురు గాలి రొదిస్తోనే వుంది.

ఆకాశం మరింత మబ్బుని కప్పుకుంది.

తెల్లవారింది.

మబ్బు విడివడి. ఎండ వచ్చి. వూరంతటిని పలకరించింది. పాకల దగ్గరికి వెళ్ళింది. పరామర్శ చేసింది. సానుభూతిగా చూసింది.

గోలగోలగా వుందక్కడ. ప్రతీపాక దగ్గరా ఇద్దరు ముగ్గురు చేరి. ఆ కబురు చెప్పుకుని ఆశ్చర్యపోతున్నారు. "ఎంత పనయిందీ!! ఎంత ఘోరం!!" అంటున్నారు.

"ఇయాల ఆళ్ళకయింది! రేపు మనకవదని ఏవిటి?"

"ఓలమ్మా! ఎత్తుకెల్లడానికి.... మాయదారి సచ్చినోల్లకి పసిబిడ్డే దొరికేడా?"

ఒకామె "ఆ చలపతికి మంచి శాస్తి జరిగిందిలే!" అనేసింది కసిగా.

"సీ! అలాగనకొదినే!" అంది రెండో ఆమె.

"కాకపోతే ఏటమ్మా? ఆడీమధ్యన కన్నూ మిన్నూ కానకండా వుంటన్నాడా మరేవన్నానా? ఆడు తాగితే ఆడి పెళ్ళాన్ని తిట్టుకోమను! ఏం చేస్కోమను! మనకెందుకు? మనందర్నీ ఎందుకు తిట్టాలా? ఆడికేటవుసరం? ఏం నోరు కొవ్వెందా సచ్చినోడికీ? ఈ దెబ్బతో ఆడి పొగరు తగ్గుద్దిలే!!"

చలపతి తన దుష్టత్వాన్ని వాడవాడంతా కళ్ళాపి చల్లుతున్నాడని. వాణ్ణి కాస్సేపు ఆడవాళ్ళు ఆడిపోసుకున్నారు మగవాళ్ళు పైకి ఏమి అనకపోయినా. పళ్ళు కొరుక్కున్నారు. ఓ ముసలమ్మ కలిగించుకుని. "సె! వూరుకోండే! బిడ్డపోయి ఆళ్ళేడుస్తా వుంటే. యిప్పుడీ మాటలేటి?" అని మందలించింది గట్టిగా

చలపతి ఇంటికి వెళ్ళి. సానుభూతి సంతాపం వ్యక్తం చేసి వస్తున్నారు వాడలోని జనం. వాడిని చూసి కాదు. వాడి పెళ్ళాం సావిత్రిని చూసి.

సావిత్రి ఏడ్చీఏడ్చీ ముద్దయిపోయింది. రాత్రి తమదగ్గర పడుకున్న పిల్లవాడు తెల్లవారి చూచేసరికి కన్పించలేదు అంటే ఎంత దుఃఖంగా వుంటుంది?!! పాకలో ఏవస్తువా ముట్టుకోక పిల్లవాణ్ణి ఎత్తుకెళ్ళాడంటే వాడు ఖచ్చితంగా పిల్లలదొంగే అయివుంటాడు!! ఎక్కడికి ఎత్తుకుపోయేరో? ఎక్కడ ఎవళ్ళకి అమ్మేస్తున్నాదో? వాడినే ఘాతుకానికి బలిచేస్తున్నారో? వాడి భవిష్యత్తెలా వున్నాదో??

"ఓలమ్మో! ఓర్నాయినో! నా కొడుకో నా కొడకా!! ఏకున్నావురా కొడకా! ఏమయిపోయేవురా కొడకా!"

సావిత్రి దుఃఖావికంతం లేదు. అది ఆకాశం అంతయింది. మబ్బుతోకూడి వురుముల్నీ. పిడుగుల్నీ కురిపిస్తోంది. హోరున వర్షిస్తోంది. ఎండతో చేరి అగ్గిపిడుగుల్ని రాలుస్తోంది. భగభగా మండుతోంది. అంతలో చలిచలిగా మారి వజవజా వణుకుతోంది. అది సముద్రం అవుతోంది. సాగర ఘోష పెడుతోంది. భూమితల్లి అయింది. కొండంత శోకాన్ని కడుపులో అణచుకుంటోంది నేలన పడి. నోట్లో పిడచెంగు కుక్కుకునీ. నిస్త్రాణగా వుండిపోయింది సావిత్రి.

దాన్ని చూడలేకపోతున్నాడు చలపతి. దాన్నెలా ఓదార్చాలో వాడికి తెలియడం లేదు. తను తాగినప్పుడు దాన్ని తిట్టడం తెలుసు. తన్నడం తెలుసు. మనసు పుడితే దగ్గరవడం తెలుసు. కాని.... బిడ్డ పోతే. ఆ తల్లి నెలా సముదాయించాలో తెలియకండా వుంది? ఏం చెయ్యడం!?

ఆ రోజు మహా యాతనగా గడిచింది! మర్నాడు వేదనగా గడిచింది. మూడోనాడు దిగులు దిగులుగా. వులికులికిపాటుగా గడిచింది.

వాళ్ళతోపాటు ఆ వాడంతా వులికిపడుతోంది ఏమో ఏ రాత్రివేళ! ఎవరొచ్చి. ఎవరి పిల్లణ్ణి ఎతుకుపోతాడో!?

ఆవాళ ఎవరో ఒక కబురు తీసుకు వచ్చారు!

ఊర్లో ఎవరో కుర్రవాడు చెరువులో శవంగా తేలాడు!! వార్త అందరినీ విభ్రాంతుల్ని చేసింది. భయభ్రాంతుల్ని చేసింది. గజగజా వణికిపోయారు. అక్కడికి పరిగెత్తారు వాళ్ళతో చలపతి వెళుతూంటే సావిత్రి తమూ వస్తానంది "ఒద్దే! నువ్వు చూళ్ళేవే" అన్నాడు చలపతి.

"నా కొడుకుని నేన్చూస్కోవొద్దా?" ఏడ్చింది.

"అదిగాదే! ఆణ్ణలా సూసి నివ్వేటయిపోతావోననే."

సావిత్రి కూలబడిపోయింది. 'తను పిల్లాణ్ణి ఆ పరిస్థితిలో ఎట్లా చూడగలదు. వుహూ!!' గొల్లుమంటూ వుండిపోయింది. చలపతివెళ్ళాడు. ఆత్రంగావెళ్ళాడు. బెరుగ్గా బెంగగావెళ్ళాడు భయంతో భీతితో వెళ్ళాడు. శోకంతో. వుద్వేగంతో వెళ్ళాడు వెళుతూంటే చలపతి ఒంటిమీద రోమాలు నిక్క బొడుచుకున్నాయి. వొళ్ళు వొణికింది గొంతెండిపోయింది. చెరువులో ఎలా పడ్డాడు? ఎవరు తోసేసేరు? ఎత్తుకెళ్ళినవోడు ఎందుకట్టా చేసేడు? చంపేస్తే ఆడికొచ్చినదేటి?? అసలాణ్ణి ఏ వుద్దేశంతో తీసుకుపోయాడాడు??? అన్నీ ప్రశ్నలే. అన్నీ సందేహాలే! వాటితో చలపతి వుక్కిరిబిక్కిరవుతున్నాడు చెరువులో కుర్రాడు! శవం అయి తేలాడు!!

చలపతి చెవుల్లో బాంబులయి పెద్ద పెట్టున ప్రబద్దలవుతోంది ఆ వార్త! అతడిని నిలువునా చెమటతో తడిపి ముద్ద ముద్ద చేసేసింది. ఎప్పుడూ చలపతి ఇంత వుక్కిరిబిక్కిరవలేదిప్పటిదాకా. తనింట్లో. తనవాళ్ళద్దరూ కులాసాగా వుండడమే వాడికి తెలుసు. కొడుకుతోఆడుకోవడమూ. అల్లరిచేయడమూ తెలుసు భార్యవొండిపెట్టడం. సంసారం చెయ్యడమూ తెలుసు వాళ్ళున్నారన్న దిలాసాతో తను తప్పు తాగడమూ తెలుసు. తెయ్యిమని గెంతడమూ నోరెత్తితే సావిత్రిని రెండు తన్నడమూ తెలుసు. అంతేగాని. తన వాళ్ళు కనిపించలేదనే లోటుని. ఆ ఎడబాటుని. ఆ దిగులునీ ఎలా ఎదుర్కోవాలో. ఎలా భరించాలో తన కిప్పటిదాకా తెలీదు! అందుకే చలపతి వుక్కిరి బిక్కిరయిపోతున్నాడు.

వెళ్తూ వెళ్తూ చలపతి సహజగుణంతో. "రేయ్! నా కొడుకెట్టా పడిపోయేడ్రా. చెరువులో? అంత పసివోడు? ఆడికి రెక్కలు మొలిచినాయా? ఎవుర్నాణ్ణి చంపేసేరు? చెప్పండి! తోలు ఒలిసేస్తాన్నాకొడకల్లారా!! మీకు నామీద దొబ్బుతెగులుంటే నన్ను సంపండి! అంతేగానీ. నా పిల్లణ్ణి సంపుతార్రా?!".... అంటూ రంకెలు వేశాడు

ఇరుగూ పొరుగూ ముఖాలు చూసుకున్నారు

"ఛీ! నీ నోరుపడా! ఎంతకూత వాస్తే అంతా కూసావు!! మావెందుకురా. నీ పిల్లణ్ణి సంపుతాం? నీలాగే మాఁవూ దుర్మార్గులం కావు! పాపం మాటలాడమాకు!!" అని తిట్టారు.

దోవంతా పోటాడుకున్నారు చలపతి. వాళ్ళూ. చలపతిలో వుద్రేకం. వుద్వేగం తారాస్థాయి నందుకుంది. వాళ్ళని తిడ్తూ. వొణుకుతూ. నిలువునా చలిస్తూ వెళ్ళి చెరువు దగ్గర చూస్తే. అక్కడ చెరువు ఒడ్డుకి అప్పటికప్పుడే ఆ కుర్రవాడి కళేబరాన్ని తెచ్చిపడేశారు. ఒళ్ళంతా నీటికి నాని నానీ. వుబ్బిపోయి వున్నది దగ్గరగా పోయి చూశాడుచలపతి. ఆ కుర్రవాడికి సుమారుగా నాలుగయిదేళ్ళుంటాయి! వయసు తన కొడుకుది కాదు!? పోలికలు తన కొడుకువి కావు!!! అమ్మయ్య! ఒక్కసారి చలపతికి వెర్రి సంతోషంతో వళ్ళు జలదరించింది ఆనందంతో కళ్ళు చెమర్చాయి. వాడలో వాళ్ళు అతడిని ఇంకోసారి తిట్టారు. తమని వాడుఇందాక అనుమానించాడన్నకోపంతో. చలపతి ఈసారి వాళ్ళ తిట్లని పట్టించుకోలేదు. తన కొడుకు చచ్చిపోలేదన్న సంతృప్తితో—ఎక్కడో బతికి ఉన్నాడన్న ఆనందంతో. ఆ కబుర్ని సావిత్రికి చెపితే సంతోషంతో ఏడ్చింది సావిత్రి. "మరయితే ఏటయ్యేడు?" అడిగింది. ఆ ప్రశ్నకి జవాబేదీ??

ఏమయ్యాడు? ఏమయ్యాడు??

మరో రోజున. మరో జవాబు దొరికింది!!

"రేయ్! చలపతీ నానియ్యాళ చూసేన్రా! మన రిక్షావోళ్ళ జంక్షనున్నది సూడూ? ఎది? రామాటాకీసు కాడ? అక్కడో చిన్న కుర్రోణ్ణి. రోడ్డు పక్క గుడ్డమీద కూచోపెటి ఎవుడో అడుక్కుంటన్నాడ్రా? ఆ కుర్రోడికి కళ్ళు లేవురా! పాపం! మూతలు పడిపోయి వున్నాయిరా! బలవంతంగా గుడ్డోణ్ణి చేసేసినట్టున్నందిరా! ఆణ్ణి జనానికి సూపించీ కళ్ళులేనోడనీ. కనికారం సూపించమనీ అరుస్తూంటె. డబ్బులేస్తన్నార్రా!! ఆ కుర్రోడచ్చం మీ యబ్బాయిలాగే వున్నట్టుంది! నా కలాగే అనుమానంగున్నాదిరా"

అని ఆ మనిషి చెప్పగాం ఏముంటి? చలపతి ఆ కబురు సావిత్రికి చేర వెయ్యకండానే పరిగెత్తాడక్కడికి. ఏ మాట సావిత్రి కదంతా చెబితే అది యింటా వుంటె ఆగి. సచ్చి

(19వ పేజీ చూడండి).

నిర్ణయం - 18వ పేజీ తరువాయి

పూరుకుంటవేమో!!

చలపతి వడివడిగా వెళుతున్నాడేగాని. అతడి కాళ్ళు తడబడిపోతున్నయ్ నీరసంతో భయంతో కాళ్ళ చచ్చుబడిపోయినట్టయిందతడికి. 'ఎంత ఘోరం! అంత పసివాణ్ణి బలవంతంగా గుద్దోణ్ణి చేసేసేరా!! ఆణ్ణి సూపించీ అడుక్కు తింటన్నారా? ఎంత అన్యాయం!! దేవదేవా! ఆడు నా కొడుకు అయితే నానింక బతకలేను! ఆణ్ణలా సూశ్శేను నావల్ల కాదు!' దడదడలాడుతోన్న గుండెతో. దబదబా వణుకుతోన్న కాళ్ళతో ఆ చోటికి చేరుకున్నాడు చలపతి వెంట తీసుకువచ్చినవాడు."అదిగోరా!ఆదే!ఆదే!" అని చెప్పాడు.

చలపతి దగ్గరకి వెళ్ళి చూశాడు. ఆ కుర్రవాడు తన కొడుకులాగే వున్నాడు! అదే రంగు! అంతే వయసు! అంతే ఎత్తు.

ముఖం పరకాయించి చూశాడు చలపతి

కాడు కాడు! వాడు కాదు! తన కొడుకు కాడు ఆ కుర్రోడు!!! ఎంత మాత్రపూ తన కొడుకు కాదు. అమ్మయ్యా! తన కొడుక్కాదు! దేవదేవా తన కొడుక్కాదు! పరమేశ్వరా తన పిల్లాడు మాత్రం కాడు!....

చలపతి గుండె కుదుటపడింది. ఒళ్ళు. ఒణకడం తగ్గింది. కాళ్ళు తడబడ్డం లేదిప్పుడు ఎన్ని వందలసార్లు అమ్మయ్యా అనుకున్నాడో లెక్కలేదు!!

చలపతి నిర్ఘాయంగా. కుదురుగా యింటికెళ్ళాడు. అంత నిబ్బరంలోనూ. ఓ మూల 'అయితే కొడుకేమయ్యేడు?' అన్న సందేహం కుమ్మరిపురుగులా తొలుస్తూనే వుంది.

ఒక వయిపు ఏదో తృప్తి మరో వయిపు ఏదో అనుమానం—అపశృతి పలుకుతోనే వుంది మనసు.

ఇది జరిగిన మరునాడే. వాడలో మరో దుమారం రేగింది.నలుగురు ఓ నడివయసు మనిషిని పట్టుకుని తీసుకువచ్చారు చలపతి దగ్గరకి. అనుమానం మీద అతణ్ణి పట్టుకున్నరు వాళ్ళు.

"ఎవడీడు?" అడిగాడు చలపతి.

"పిల్లల దొంగ మా కళ్ళారా చూశాం! నాను నా రిక్షా ఎక్కినాయన్ని ఆయ నింటికాడ దింపుతావుంటే. ఆ వీధిలో, ఈడేమో ఒకింటిముందు తచ్చాడతన్నాడు! నాకు అనుమానం వొచ్చి. ఆ జంక్సనులో వున్నోళ్ళు మనోళ్ళని పిల్చుకువొచ్చేను! ఆ సరికీడు ఓ నాలుగేళ్ళబ్బాయిని దగ్గిరికి పిల్చి. ఏదో చెప్తావున్నాడు ఆ పక్కకి లాక్కెళ్ళి! మేం ఆయింతా సుట్టుముట్టీ. పట్టుకు లాక్కవచ్చేం!! ఎంతడిగినా చెప్పడం లేదు!"

"మీ మాటలు నేనమ్మన్రా!" అన్నాడు చలపతి.

వాళ్ళంతా ఆశ్చర్యపోయారు.

"అవున్రా! ఇంతకుముందూ ఇట్టాగే ఏవో చెప్పేరు! మీ మాటలు నమ్ముకునీ సూస్తే. ఏటీకాదు! మీరు చెప్పిందోటీ! జరిగిందోటీ!!"

"దానికీ. దీనికీ సాపత్తెం యేటి? ఆడు నీ పిల్లడు కాకపోతే మావేం సేస్తాం? ఈడు మాత్రం పిల్లల దొంగే!!!"

"ఏటి రుజువు?"

ఒళ్ళు మండిపోయింది వాళ్ళకి చలపతి మీద.

"ఒరే మీరంతా నన్ను ఎదవని సేస్తన్నార్రా!! నా అనువు చూసి. నన్ను ఆడిస్తున్నారు!?" తిట్టాడు చలపతి.

వాళ్ళు రెచ్చిపోయారు.

"ఛీ! ఛీ! నిన్ననలు రావద్దా అంటే పాపం!! నీకు సాయం చేయడం మాది బుద్ధి తక్కువ! రండ్రా! పోదాం! ఏదో. పసిపిల్లడి మీద జాలిగొదీ. నీ పెళ్ళం ఏడుపు చూసీ గానీ నీమీద అభిమానంతో మేం నీకు సాయపడదామనుకోడంలేదు."

మాటా మాటా పెరిగిపోయింది. చలపతి రెచ్చిపోయాడు కడుపులో శోకం. ఉక్రోషం; స్వభావం తాలూకు అహంకారం వాళ్ళ మీంచీ వాడి ఆగ్రహం ఆ తీసుకువచ్చిన మనిషిమీదికి తిరిగింది.వాడిని పట్టుకున్నాడు. ఎడా పెడా తన్నేడు. ఒళ్ళు తెలీకుండా తన్నేడు.

అతగాడు లబోదిబో మన్నాడు. దెబ్బల్తో ఒళ్ళు హూనమయింది. నెత్తురు చారికలు కట్టింది. వచ్చే ప్రాణం. పోయే ప్రాణంగా వుందతడి స్థితి.

ఆ సమయంలో అక్కడికి గబ గబా వచ్చాడు వక వ్యక్తి. ఎత్తుగా వున్నాడు. ఎండిన మానులా వున్నాడు. జుత్తు తెల్లబడి వుంది కళ్ళు లోతుకుపోయి, శూన్యంలోకి చూస్తున్నట్టున్నాయి అతను వచ్చినంత వేగంగానూ. "ఆగు!" అని అరిచాడు.

చలపతి తుళ్ళిపడి చూశాడతన్ని.

కిందా మీద చూశాడు. "నువ్వెందుకు వచ్చావు? నీకెందుకు మా వూసు?" అన్నాడు కోపంతో

"ఆణ్ణి చంపేకు!"

"ఏం? సూశ్శేక పోతన్నావా? జాలిపడిపోతన్నావా?" వెటకారంగా అన్నాడు చలపతి

"నేరం చెయ్యకండా. ఆడు నీ చేతుల్లో సచ్చిపోవడం కానా అన్యాయం!! నువ్వు బొత్తిగా మంచీ చెడ్డా చూడకండా నీకేటి తోస్తే అది చేస్తున్నావు! మొదట్నించీ నీకిదే పాడు బుద్ధి! ఆణ్ణి ఒదిలెయ్యి!"

చలపతికి వ్యతిరేకంగా. ఆ వచ్చినతడికి వత్తాసుగా ఆ వాడలోని వాళ్ళు వచ్చేరక్కడికి. వాళ్ళంతా ఇందాక చలపతితో పోట్లాడీ వెనక్కి మళ్ళినవాళ్ళే.

"ఒదిలెయ్యి చలపతీ!ఆణ్ణి చంపకు" నీకు బుర్ర పాడయింది!! పెద్దతనంతోనే నువ్వు మీ నాన్నని ఇంటినించీ తగిలేసేవు!!నువ్వు పెద్దతనంతో వాడలో వాళ్ళందర్నీ చెడ్డ చేస్కుంటున్నావని మీ నాన్న అన్నాడని. పోపొమ్మన్నావు! ఆయన నీకు మంచి చెప్పడం నీకుయికటించింది!...." అన్నాడు వాళ్ళలో ఒకడు.

"ఇదిగోనయ్యా! ఇలాగే ఆరోజూ నేను చెప్పేనయ్యా! ఈడుపీకదాకాతాగేసి. రిక్షా బాబుల్ని పీకనులిపీబోతావుంటే.నాక్కోపం వొచ్చి ఒక్కటివేసి విడిపించేనని. ఈడు నన్ను బూతుల్తిట్టీ. యింట్లోంచీ పొమ్మన్నాడు! సరే! నాకుమాత్రం పౌరుషం లేదేటి? బతకలేనా? ఎక్కడో కూలీ నాలీ చేస్కు బతుకుతున్నాను! ఇదిగో! ఇయ్యాల మళ్ళా వొచ్చేనిక్కడికి! ఎందుకొచ్చేను? ఈడు ఈడ్ని చంపేకం తెల్పి వొచ్చేను! మీరేనా సెప్పండి! ఆడు దొంగ కాడు!"

చలపతితో పాటు వాళ్ళూ విస్మయంతో

(20వ పేజీలో ముగింపు)

WITH THE BEST COMPLIMENTS FROM

# FLUSHING CARPET CENTER

36-51 MAIN STREET, FLUSHING, N.Y.

Monday-Friday 9:30 A.M.-9:00 P.M.
Saturday 9:30 A.M.-6:00 P.M., Sunday 11 A.M.-5:00 P.M.

353-5000

FROM STORE TO FLOOR IN JUST ONE DAY

**On Sale**

OVER 50,000 SQ. YDS. IN STOCK

INCLUDING 1984 STYLES AND COLORS SUCH AS • Bigelow • Downs • Cabin Craft • Lees • Mohawk • Masland • Etc.

SPECIAL SALE ITEMS EVERY WEEK

10% REDUCTION WHEN YOU BRING THIS AD

CALL: Mr. ALI REZWANI

## ప్రశ్నోపనిషత్తు"

ఏల సమత్వమ్ము లేల
ఏల కులరాహిత్యమ్ము లేల
ఏల విజ్ఞాన దీపికల్
ఏల జిజ్ఞాస భాస్వరముల్ ఏల?

మజ్జారే అజ్ఞానమునం గల
స JOY ల్ నిధి నిక్షేపములున్ యోగాక్షతలున్
ప్రత్యక్షములగునే అక్షర కుక్షులకున్
విద్యా చక్షువులకున్ శిక్షా భిక్షువులకున్?

నిజమెరుగుటయున్ మజపెరుగుటయున్
ప్రజ తిరుగుటయున్ ప్రభు మునుగుటయున్
హజ మెదుగుటయున్ తలలాడుగుటయున్
పలు యుగములలో గజనిజముగాదె విశిష నిజము?

ఎందులకే ముందడుగులు మన
కెందులకీ చిందర వందర సందేహములున్
ముందెందరో మన బంధువులందరు బిందే
పంథా యందల్లి బొందీ కైవల్యం బొందిరి గాదే?

కలిమిలేమి లివి నిన్నా మొన్నటివా కన్నా
ఇన్నేళ్ళపాటు చిన్నాభిన్నం కాకున్నా
నిన్నేమన్నా అన్నారా? మన చిన్నారులు
సన్న్యాస శిఖండులందు నుండి మన కెన్నా
కాంక్షన్నుల గోంసంచులు?

— ఏయస్సే మురళి,
MINEOLA, NEW YORK.

[కొత్త వేదం అనే క్రమంలో ఇది రెండవ గీతం. దీన్ని పఠించడం వల్ల విప్లవాల గురించిన పీడ కలలు రాకుండా వుంటాయి ॥ మురళి ॥]

### గ్రహాంతరం

సైన్సు నవలలు మీరు చాలా చదివే వుంటారు. అందులో ఒక చమత్కారం వుంది మీరు గ్రహించారో లేదోగాని. అందులో తారసపడు ఇతర గ్రహాల్లో వాళ్ళు మన కంటె తెలివైన వాళ్ళు గానూ, అంద విహీనులుగానూ వుంటారు.





*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**
**ATTORNEY AT LAW**

**49 Maple Avenue, New City, NY 10956**

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY:

**(914) 634-3696 — (914) 634-4004** (evenings)



CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 212-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS,NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED


(శేషం: 19వ పేజీ తరువాయి).

చూశారతణ్ని.

"ఇదిగో! ఈడు దొంగ కాదు! మళ్ళా చెబుతున్నాను! చలపతి కొడుకు ఏటీ అయిపోలేదు! ఒక్కమాట!"

"ఎక్కడున్నాడు?" దాదాపుగా వాళ్ళంతా ఏక కంఠంతో అడిగారు. అందర్లో ఒకే ఆత్రం

"చెప్తాను! ఇదిగో! ఈ చలపతి ఎంత చెడ్డతనంతో ఒళ్ళు తెలీకండా ఎదవపన్లు చేస్తున్నాడో.... రేపు ఈడి కొడుకు అంతే చెడ్డవోడయి తీర్తాడు!! అది పచ్చినిజం!! నా నిదానం, తాపీ, కుదురూ, ఆలోచనా ఈడికి రాలేదు! నా మంచి ఈడికి రాకపోయినా, ఈడి చెడ్డ ఈడి కొడుక్కి తప్పకండా వస్తాది! అదే నా బయం!! చెడ్డకి బలం ఎక్కువ! చెడ్డకున్న జోరూ, వూపూ యింతా అంతా కాదు!! చలపతి కొడుక్కి మంచి చెయ్యడానికి. ఆడి బాగుకోసం. ఆడు బతికినంతకాలం అందర్తో. తన వోళ్ళతో మంచిగా వుండాలంటే .... ఆడిక్కడ వుండాలంటారా? దూరంగా వుండాలంటారా?? మీరే సెప్పండ్రా!!

"దూరంగానే వుండాలి! అది నా ఆలోచన! నా అభిప్రాయం! ఆడు ఆళ్ళనాన్నలా పీకెదాకా తాగుతూ, కయ్యాలాడూ, తగూలు తంటాలు తెస్తూ, అందర్తో యిరోదంపడ్తూ దుర్మార్గపు ఎదవబతుకు బతకడం నాకిష్టం లేదు! అందుకే.... ఆడు తప్పుడుదోవన పడకుండా, నేను తప్పుడు దోవన ఆడికోసం ఎళ్ళాను! రాత్రేళ, దొంగతనంగా ఎత్తుకుపోవడం తప్పా, మరో దారి లేదు !....

"చెప్పండి! మీరేం చెయ్యమంటే అది చేస్తాను!! ఆ కుర్రోణ్ణి ఆడి నాన్నకి, చెడ్డకీ అప్పచెప్పమంటారా? ఆడి తాతకీ, మంచికీ వుంచమంటారా?...."

చలపతి....ఆ సరికి నవనాడులూ కృంగిపోయిన చలపతి నిర్ణయం, వాళ్ళ నిర్ణయం కోసం ఎదురుచూస్తోంది.

—శివల జగన్నాథరావు

# "సర్వేజనా సుఖినోభవంతు" — సీయస్స్ మురళి, MINEOLA, NEW YORK.

తను సృష్టించిన జంతుజాలం అంతా ఒకదాన్ని తిని మరొకటి బ్రతుకుతుండడం చూసి మనస్సు కష్టపెట్టుకున్న దేముడు కల్పాంతాలకు ముందు ఓ రోజు గొప్ప సంకల్పంతో కొంతమంది నాయకుల్ని సృష్టించి భూలోకంలో శాంతి, పరస్పరమైత్రి స్థాపించమని పంపించాడు. ఆ దూతలు నిర్మించిన ప్రపంచం ఎలావుందో చూసిపోదాం అని పోయినేడాది ఓ శలవు రోజున ఆయన కిందికి దిగొచ్చాడు.

"ఏం చేశారోయ్ నాయకులూ?"

"అంతా బ్రహ్మాండంగా వుంది దేవయ్యా. ప్రపంచం అంతా మా స్వాధీనంలోకి తెచ్చాం. ఎంత నచ్చచెప్పినా సయోధ్యగా ఉండక పోవడంతో వన్యమృగాలని చాలావరకు చంపేసి, ఇల్లూ వాకిలీ లేకుండా చేసి, అడవుల్ని కాల్చిపారేసి బుద్ధి చెప్పాం. అప్పటికీ వినకపోయేసరికి చావగా మిగిలినవాటిని జూలో పడేశాం. నదులకి పొగరణగేట్లు ఆనకట్టలు కట్టాం. నేల అహంకారం ఎక్కువయ్యేసరికి దున్ని, దుక్కిచేసి పంటలు పండించమన్నాం. గాలికి గీర్వాణం అణగాలని కరెంటు తెచ్చి వాతలు పెట్టాం. ఇప్పుడు ఏ సమస్యలూ లేవు స్వామీ. అందరూ హాయిగా బ్రతుకుతున్నారు."

దేముడు చుట్టూ కలయజూసి, "సరే, అయితే మీరొచ్చిన పనయ్యింది కనుక ఇక నాతో పాటు వెనక్కి వచ్చెయ్యండ"న్నాడు. "మేం రాలేం స్వామీ" అన్నారు నాయకులు.

"ఏం! ఎందుకని?" "మాకందరికీ మీ దగ్గర చోటు లేదు స్వామీ!" ఆశ్చర్యపోయిన దేవుడు ఎందుకన్నాడు.

"ఇక్కడ బాగా పని పెరిగిపోవడం వల్ల మేం చంపిన పులుల్ని, సింహాల్ని, మేకల్ని, గొర్రెల్ని, లేళ్ళని, కుందేళ్ళని వగైరాల్ని మనుషుల్ని చేశాం దేవయ్యా. వెరసి వీళ్ళందరూ కలిసి ఇప్పుడు 5 బిలియన్ల దాకా అయ్యారు. ఇంతకాలం కలిసి ఉండడంతో వీళ్ళకీ మాకూ చాలా దగ్గరై పోయింది. ఇంతమందికి తమరి లోకంలో చోటేది స్వామీ?"

"నిజమే. అయితే వాళ్ళందరూ ఏరీ?"

"ఆ తెరల వెనక ఉన్నారు స్వామీ" అని ఒక తెర లాగారు. అక్కడ 200 మిలియన్ల జనం పదేసివేల ఎకరాల స్థలంలో, నూరేసి ఎకరాల మేర ఇళ్ళల్లో పట్టుశయ్యలమీద జార్లాబడి వెండి బంగారు పళ్ళేలలో ఒక్కొక్కరు ఒక్కొక్క మగమనిషి, ఒక్కొక్క ఆడమనిషి చొప్పున వడ్డించుకుని భోంచేసేస్తున్నారు.

ఆ పైన మరొక తెర లాగారు. అక్కడ ఒక బిలియను మంది నూరేసి ఎకరాల స్థలాల్లో పదేసి ఎకరాల ఇళ్ళల్లో ఉన్న శయ్యలమీద కూలబడి స్టీలు కంచాల్లో ఒక్కొక్క ఆడమనిషి లెక్కన వడ్డించుకుని తిరగేస్తున్నారు.

ఆ వెనక మరొక తెర లాగారు. అక్కడ రెండుబిలియన్ల జనం వందేసి గజాల స్థలాల్లో పదేసి అడుగుల ఇళ్ళల్లో నులక మంచాల మీద, తామరాకుల్లో పరన్నం కొందరూ, బ్రెడ్ కొందరూ, గుడ్లు కొందరూ, కోడితొడలు కొందరూ, వేడి వడలు కొందరూ, హాంబర్గర్లు కొందరూ, హాట్ డాగులు కొందరూ, కొందరు దోశెలు, పిజ్జాలు కొందరూ, కొందరు కేకులూ, పాస్తాలు కొందరూ – ఇలా జిహ్వకొకరుగా తింటున్నారు.

ఆ మీద మరొక తెర లాగారు. అక్కడ 1800 మిలియన్ల జనం గజం స్థలంలో చెట్ల క్రింద కడుపుల మీద చేతులు పెట్టుకుని కూర్చున్నారు.

"వీళ్ళు ఇంత క్రిక్కిరిసి కూర్చున్నారు. మరి కొంచెం స్థలం ఇవ్వక పోయారా?" అన్నాడు దేముడు.

"అడిగితే ఇస్తాం స్వామీ!"

"వీళ్ళ వంటి మీద బట్టల్లేవేమిటి?"

"అడిగితే ఇస్తాం స్వామీ!"

"వాళ్ళు కడుపులు పట్టుకూర్చున్నారే. ఏదో ఒకటి పెట్టక పోయారా?"

"అడిగితే పెడ్తాం స్వామీ!"

"వాళ్ళ నోటికి తాళాలు వేశారు. తియ్యక పోయారా?"

"అడిగినప్పుడు తీస్తాం స్వామీ!" అన్నారు నాయకులు.

"సరే! అలాగే కానియ్యండి" అని వెళ్ళిపోయాడు దేవుడు. నాయకులు మొదటి తెర లాగి వెనక్కి వెళ్ళిపోయారు. సర్వేజనా సుఖినోభవంతు. శాంతి మానవమైత్రి 'వర్ధంతు' అంటూ... ***

## మే మే

దృశ్యాల రూపాలు మారుతున్నాయి
నవ్వుల ధ్వనులు మారుతున్నాయి
మాటల మప్పితాలు మారుతున్నాయి

మీరు నమ్మిన నీతికి వ్యాకరణం మారుతోంది
మీరు ఆచరిస్తున్న ధర్మానికి అర్థం మారుతోంది
మీరు చెబుతున్న సత్యానికి అన్వయం మారుతోంది

మీ పాత దారుల్లో మేం కొత్త నడకలు నడవలేం
మీ నలిగిన భావాల్లో మేం మొగ్గలెయ్యలేం
మీ మురిగిన మాటల్లో మేం కొత్త చిత్రికలు పట్టలేం

మీరు నిర్మిస్తున్న ఇళ్ళు మాకు ఇరుగ్గా వున్నాయి
మీరు ఇస్తున్న ఆహారం మాకు అరగటం లేదు
మీరు ఇచ్చే బట్టలు మాకు మరీ మరీ బరువు

మకురుతనపు మగతలో మీరున్నారు
స్వయం నిర్మిత ఖైదీల్లో మీరుండండి

బహిష్కారపు బెత్తాలకి బెదిరేవాళ్ళు లేరు
మీ కాండక్టు సర్టిఫికెట్లు మాకు అవసరం లేదు

సాహిత్య సంరక్షణ పోషణ మీకు ఎవరూ ఇవ్వలేదు
ట్రాఫిక్ పోలీసు పని మీకు అనవసరం

సాహిత్య విద్యాలయాలకి మీరు హెడ్‌మాస్టర్లూ కాదు
సాహిత్య దేవతలకి మీరొక్కరే అర్చకులూ
కాదు మహంతులూ కాదు

సర్కసు కంపెనీలకీ సంఘాలకి స్వభావంలో తేడా లేదు
సహజత్వాన్ని చంపే సిద్ధాంత శైలి మాకు అక్కర్లేదు

మీకు జీవితం, చదివి పారేసిన పుస్తకం
మాకు రోజూ చదువుతున్న పుస్తకం

పదును భావాల చప్పుడే మా కవిత్వం. —విరసన కవులు

SINGLE PREMIUM DEFERRED ANNUITY
S.P.D.A.

DAMA VENKAIAH
Tax, Insurance & Pension Consultant

Among the several Tax planning ideas, Deferral of Taxes by way of Annuities is one of the powerful and risk free concept. These are handled by Insurance companies and Mutual Fund companies. Annuities are used as Tax Shelters for all working people and also Retirement income supplement for those looking towards their Golden years. Single Premium Deferred Annuity is easy to understand and the same performance is achieved by multiple premium annuity except that it is summation of several single premiums perforamance.

The follwing two tables explain the concept vividly. In these tables Maximum Tax rate assumed is 35%. In states like New York even if the proposed Tax Reform goes thru, the highest Tax rate atill may be close to 50% in which case the Deferral will have much better results.

# RETIREMENT PLUS DEFERRAL PROGRAM

**NAME: CLIENT SINGLE PREMIUM DEPOSIT: $100,000.00**
**AGE: 50 TAX BRACKET: 35%**

| Year | Age | Taxable Savings Account* | Tax Deferred Account** |
|---|---|---|---|
| 1 | 50 | 106,500.00 | 110,000.00 |
| 2 | 51 | 113,422.50 | 121,000.00 |
| 3 | 52 | 120,795.00 | 133,100.00 |
| 4 | 53 | 128,646.70 | 146,410.00 |
| 5 | 54 | 137,008.70 | 161,051.00 |
| 6 | 55 | 145,914.30 | 177,156.10 |
| 7 | 56 | 155,398.70 | 194,871.70 |
| 8 | 57 | 165,499.60 | 214,358.90 |
| 9 | 58 | 176,257.10 | 235,794.80 |
| 10 | 59 | 187,713.90 | 259,374.30 |
| 11 | 60 | 199,915.30 | 285,311.70 |
| 12 | 61 | 212,909.80 | 313,842.90 |
| 13 | 62 | 226,748.90 | 345,227.10 |
| 14 | 63 | 241,487.60 | 379,749.90 |
| 15 | 64 | 257,184.30 | 417,724.80 |

**Alternative taxable investment assumes current rate for all years reduced by tax consequences of a 35% tax bracket.*

***Projected values based upon current rate of 10.00%. Current interest rate credited will be the rate in effect at the time the deposit is received.*

Answer to October 85 Problem of the month, P 5 of the issue :

Q : What number below 1000, is capable of being divided by 64 separate numbers without any balance or reminders left ?
A : That number is 840. It is divided by 1,2,3,4,5,6,7,8,10,12,14,15 etc.

Problem of the month (November 85) : (Answer in next month issue)

Q : There is one 4 letter word in English, which is composed solely of 3 pronouns (like I, he, etc). What is that word and what are the pronouns ?

# RETIREMENT PLUS
# WITHDRAWAL PROGRAM

## TAXABLE INVESTMENT

**SINGLE PREMIUM DEPOSIT: $257,184.30**
**AGE: 65**

## SPDA OPTION

**SINGLE PREMIUM DEPOSIT: $417,724.80**
**AGE: 65**

| Year | Age | Withdrawal Amount* | Taxable Savings Account** | After-Tax Withdrawal Amount*** | Tax Deferred Account**** |
|---|---|---|---|---|---|
| 1 | 65 | 30,000.00 | 243,901.30 | 30,000.00 | 413,343.50 |
| 2 | 66 | 30,000.00 | 229.754.90 | 30,000.00 | 408,524.00 |
| 3 | 67 | 30,000.00 | 214,688.90 | 30,000.00 | 403,222.50 |
| 4 | 68 | 30,000.00 | 198,643.70 | 30,000.00 | 397,390.90 |
| 5 | 69 | 30,000.00 | 181,555.60 | 30,000.00 | 390,976.20 |
| 6 | 70 | 30,000.00 | 163,356.70 | 30,000.00 | 383,920.00 |
| 7 | 71 | 30,000.00 | 143,974.90 | 30,000.00 | 376,158.10 |
| 8 | 72 | 30,000.00 | 123,333.20 | 30,000.00 | 367,620.10 |
| 9 | 73 | 30,000.00 | 101,349.90 | 30,000.00 | 358,228.20 |
| 10 | 74 | 30,000.00 | 77,937.60 | 30,000.00 | 347,897.20 |
| 11 | 75 | 30,000.00 | 53,003.55 | 30,000.00 | 336,533.10 |
| 12 | 76 | 30,000.00 | 26,448.78 | 30,000.00 | 324,032.50 |
| 13 | 77 | 28,167.63 | 0.00 | 30,000.00 | 310,282.00 |
| 14 | 78 | | 0.00 | 30,000.00 | 295,156.30 |
| 15 | 79 | | 0.00 | 30,000.00 | 278,518.10 |
| 16 | 80 | | 0.00 | 30,000.00 | 260,216.00 |
| 17 | 81 | | 0.00 | 30,000.00 | 240,083.80 |
| 18 | 82 | | 0.00 | 30,000.00 | 217,938.30 |
| 19 | 83 | | 0.00 | 30,000.00 | 193,578.30 |
| 20 | 84 | | 0.00 | 30,000.00 | 166,782.30 |
| 21 | 85 | | 0.00 | 30,000.00 | 137,306.70 |
| 22 | 86 | | 0.00 | 30,000.00 | 104,883.50 |
| 23 | 87 | | 0.00 | 30,000.00 | 79,991.70 |
| 24 | 88 | | 0.00 | 30,000.00 | 55,191.16 |
| 25 | 89 | | 0.00 | 30,000.00 | 28,778.58 |
| 26 | 90 | | 0.00 | 30,649.18 | 0.00 |

**End of year withdrawal based on fixed dollar amount of $30,000.00.*

***End of year balance after net withdrawal based on current interest rate of 10% adjusted for a 35% tax bracket.*

****Assumes $46,153.85 withdrawal adjusted to $30,000.00 when subject to 35% tax bracket for the first 22 years. Beginning in year 23, principal amounts are returned, not subject to taxation.*

*****End of year balance after gross withdrawal based on current interest rate of 10%.*

While this is a powerful tool in increasing one's after Tax Income, this may not be applicable in every case. Each individual has to consult his/her Financial Advisor before taking any decision.

తెలుగు కళా సమితి, తెలుగు జ్యోతులను ప్రతి యింటా వెలిగించండి. భావి తెలుగుల కు మన సంస్కృతి, సంపన్నతను గుర్తించుటకు దోహదం చేయండి. మన జాతి పురోగభివృద్ధికి పాటుపడండి.

Answers to Telugu Jyothi's 20 Questions :

1. Yes ! There is only one of its kind in Charlemagne town, near Holland and Belgium borders, called "Aachen's Newspaper Museum", started way back in 1885, by Oskar von Forckenbeck, a wealthy polyglot who devoted his entire fortune to what he began as a hobby. It has more than 120,000 newspapers in over 30 languages.
2. America's first newspaper (daily) was "Publick Occurances both Forreign And Domestick" whose first issue came out in Boston on Thursday Sept 25 1690. The paper did not last long, for officicals in Massachussets put an abrupt end to it. On Sept 29th, the governor and the council issued a proclamation ordering that it be suppressed because it contained "reflections of a very high nature and doubtful and uncertain reports".
3. The greatest numbers of millionares per square mile are in Peak district of Hongkong. Now that Hongkong is going to be under China rule within the next 15 years, these people are looking for 'shelters' elsewhere in the world, as they are afraid China does not believe in capitolism and so, their wealth will be effected.
4. It is jokularly said that India's contribution to the World of Maths, is a zero. Actually the numerical "0" along with 1,2,3, etc has been invented by the Hindus, according to Santoni. The numericals, I, II, III, IV, V etc and 0 were used by Hindus and Arya Bhatta in all their calculations of constructing gopurams etc. This knowledge was transmitted to Arabs, who trnasmitted the same to Greeks and Romans - hence the name Arabic numericals, were used for a very long time, until the Romans changed the shape of these numbers to 1,2,3,4 etc.
5. "$\pi$" was discovered and used by Arya Bhatta, thefamous Indian mathametician (charaka 495 AD) for his calculations of round objects, pillars etc. He estimated $\pi$ as equal to 3.1416, while modern maths defines it as 3.141592.
6. God has created the good and the bad ! Yes, there are poison frongs, like Dendrobates sp, the most beautiful and colorful to look at, living in the tropical forests of South America. Local people use the secretion of the skin in their poison darts, which can kill a monkey ! The poison, betrocholexin, weight for weight is 4 times as lethal to mice as the most powerful snake poison, and 100 times powerful than the most powerful scorpion venom. Touching it causes blisters. Beware of 'goodlooking' frogs !
7. Narwhal, a fish belonging to the group of dolphins and whales, has a long rapier like tusk in males. The fishes grow to 16 feet and the tush to 6 ft. The tusk is of no use to the fish, which live near icebergs.
8. You know what is "bird of paradise". It is a flower, a very beautiful flower, mostly growing in tropics with lots of moisture, like Hawai. The "Greater Bird of Paradise" is a bird, seen in Aru islands off New Guinea (north of Australia). Male birds have lots of very beautiful feathers.
9. Amongst all wild cats, cheetah is the most easily tamed and tiger,toughest.
10. U.S.S.R. recently completed its 4,451 meter long Siberia-Western Europe gas line. It is expected to deliver 32 billion cubic meters of gas in a year. USA's Alaskan pipeline to West Coast thro' Canada, when completed still will be shorter than this, unless USA decides to lengthen it more.
11. The best wool in the world comes from Marino breed of sheep, originally from Spain, but now reared mostly in Australia. It is a fine silky wool.
12. Denmark's national flag, featuring a large white cross on a red field, has been unchanged since 13th century.
13. Miami, Florida with 24 incidences, J.F.K New York with 20 top the list.
14. Richard Hooker (pen name) wrote almost all of MASH series. 7 publishers refused to publish the book; Robert Altman was the first director to accept directing the series, after 15 other directors refused!
15. Called "Queen Alexandra", the world's largest butterfly which grows upto 13" wide wingspan, seen in Papua, New Guinea, near Australia.
16. Who exactly discovered and when are not known correctly, but it originated in China, from horse's tail. This was noted so by Marco Polo. Before that, both China and in India, twigs were used for such cleaning purposes of the mouth. In 1690 Du pont intorduced the toothbrush in USA, first with horse tail hair on a wooden stick. Nylon brushes came later on.

Continued on page no. 25

TELUGU JYOTHI ANSWERS (continued)

17. Until recently the biggest cash theft was the "Great Train Robbery" of England way back in 1930's. In 1982, on Dec 12th, 1982, a Sentry armored Car Courier Corp in Bronx, New York was robbed of $ 11 million.
18. India, Bangla Desh, and China were the world's leading exporters of the frogs' legs as food. In 1982, USA banned the import of these from India following outbreaks of salmonella infections (typhoid). Now Bangla Desh holds the top position as leading exporter.
    The biggest importer is USA ! Although China consumes a lot of frogs' legs themselves, it still is 2nd largest exporter of the same.
19. The yellow tailed wooly monkey (Lagothrix flavicauda) of Peru is the most endangered primate. Mahogony in color with a characterstic yellow patch on its tail and on rump, it is endemic to Peru only.
20. Dr Frank Netter is called Michaelangelo of Medicine; his life-time work is mapping of parts of human anatomy, physiology and pathology in its entireity.

ANSWERS TO BRAIN TEASERS - 3 of October '85 issue - "SUBBARAO"

1. Take 3 litres of milk from 10 litre container, pour into 7 litre container. Take 2nd 3 litres with the 3 litre container and pour it again into the 7 litre container. Now it has 6 litres. Take one more 3 litres and fill the 7 litre container and this leaves 2 litres of milk in 3 litre container. Empty 7 litres into the 10 litre container and pour the two into the seven litre container. Add another three litres with the 3 litre container to the seven litre container so that it contains 5 litres.

2. Four bees and three lotuses.

3. Pour the wine from the 24 oz to fill 11 and 5 oz bottles. This leaves 8 ozs in the 24 oz container. Empty the 5 into the 13 oz bottle and then fill it up using the 11 oz bottle. Pour out another 5 oz from now full 13 oz bottle into the 5 oz bottle. This leaves 8 oz in the 13 oz bottle. Add the 5 oz bottle to the three oz in the 11 oz bottle and you have 8 oz in 11 oz bottle.

4. The bandit, in full court, takes one paper and tears it up into small pieces, saying "I have decided my fate." The remaining paper then reads "Death". The court then assumes the paper the bandit picked "Life".

5. Neeta did it; Only then one statement (Suneeta's) will be true. If Seeta were the culprit then statements of both Neeta and Suneeta would be true. In case Geeta were the culprit, then statements of all the other three would be true. If Suneeta were the culprit, statements of Geeta and Neeta would be true.

6. 17 (Add one to the number and divide by two to arrive at the next number.)

7. Nil. If nine people receive their own hats back, the tenth person also would automatically receive his own hat back. So, there will never be a situation when exactly nine persons receive their own hats.

BRAIN TEASERS - 4 (Ansers in the December 1985 issue) "SUBBARAO"

1. Three boxes contain two coins each, one box has two dimes, one two quarters, one has one dime and one quarter. They all are mislabelled. If you are allowed to pick out and check only one coin at a time, what is the least number of coins you will have to check to correct the situation completely?
2. There are ten stacks of ten silver dollars each. You know that one stack is made up of counterfeit dollar. You don't know which stack it is, but you know that the bad dollar is lighter by a gram. In how many weighings can you identify the counterfeit stack?
3. There are 80 gold coins and all look alike. One of them is not pure gold and weighs slightly less by one gram. In how many weighings can you identify the impure coin?
4. Fill in the x --- $\frac{3}{x} = \frac{x}{27}$
5. You know that people from the town 'Alpha' always tell the truth where as those from "Beta" always lie. They look alike. How can you tell if the person you meet is from Alpha or Beta by asking only one question?
6. x z y + x y z = y z x What are x, y and z in numbers?

(212) 565-6516

OPEN 7 DAYS

# ALI APPLIANCES, INC.

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

MAIL ORDERS EXUCETED PROMPTLY

BIGGEST EXPORTER OF 220V APPLIANCES TO INDIA

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

# COME SEE INDIA THROUGH OUR EYES.



India. Exotic. Mysterious. A land like no other.

White tigers. Pink cities. Sacred rivers. Enchanted days and nights.

The incredible variety of India is matched only by the incredible variety of Air-India tours.

Tours to match your desires and interests.

We have a lot more tours than anyone else because, obviously, no one knows India like we do.

Ask your travel agent or fill in this coupon.

We'll be seeing you.

**AIR-INDIA**
400 Park Avenue, New York, NY 10022
Tell me all about your India tours.

Name ______________________

Address ______________________

City, State, Zip ______________________

Phone ______________________

My travel agent is ______________________

**The Festival of India is coming to the USA in 1985-1986**

एअर-इंडिया AIR-INDIA

TOLL-FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; N.Y. City 212-751-6200

# TELUGU FINE ARTS SOCIETY

## DEEPAVALI CELEBRATION
NOVEMBER 16, 1985, SATURDAY
3.30 P.M.

AT CONACKAMACK MIDDLE SCHOOL, WITHERSPOON STREET, PISCATAWAY, NEW JERSEY, 08854

PROGRAM

MC: Mr. Bhavaraju Parabrahma Murty
1. Prayer:
   Mrs. Prabha Raghunath
2. President's Opening Remarks:
   Dr. Rama K. Jonnada
3. Candle Dance:
   Miss Renuka Umasankar
4. Group Dance:
   Miss Srirekha Dayanidhi, Miss Sasikala Dayanidhi, Miss Bharati Chimmiri, Miss Sangeeta Temburni, Miss Latha Mallavarapu.
5. Poem Recitation:
   Morristown Telugu School
6. Light Music:
   Mrs. Veera Pittampalli, Miss Usha Munikutla, Mr. Lakshminarayana Tangirala, Mr. Durgaprasad Chalikonda, Tabla: Mr. Prashant Kocherlakota, Accordion: Mr. Sarat Munikutla.
7. Peacock Dance:
   Miss Bhavani Ravanan
8. Siva Kaivaram:
   Miss Bharati Chimmiri
9. Alarippu:
   Miss Devika Umasankar
10. Swan Dance:
    Miss Renuka Umasankar
11. Election Results of TFAS
12. Play: Subba Rao Kapuram By BABU
    Subbalakshmi: Mrs. Sujata Malapaka,
    Subba Rao: Mr. Sastry Malapaka,
    Rammurty: Mr. Ramakrishna Chalikonda,
    Gurunadham: Mr. Prashant Kocherlakota,
    Anjaneyulu & Avataram: Mr. Hari Bezawada
    Direction: Mrs. Vijaya Chalikonda.
13. Vote of Thanks: Mr. Ram A. Manchi
14. Dinner

## దీపావళి కార్యక్రమము
నవంబరు 16, 1985, శనివారం
3:30 P.M.

కార్యక్రమము:

MC: శ్రీ భావరాజు పరబ్రహ్మమూర్తి
1. ప్రార్థన:
   శ్రీమతి ప్రభ రఘునాథ్
2. అధ్యక్షుల తొలిపలుకు:
   డా. రామకృష్ణ జొన్నాడ
3. దీపనృత్యం:
   కుమారి రేణుక ఉమాశంకర్
4. బృందనృత్యం: "కొండలలో నెలకొన్న"
   కుమారిలు శ్రీరేఖ దయానిధి, శశికళ దయానిధి, భారతి చిమ్మిరి, సంగీత తెంబుర్ణి, లతా మల్లవరపు.
5. పద్యపఠనము:
   మోరిస్‌టౌన్ తెలుగు పాఠశాల విద్యార్థులు
6. లలిత సంగీతము:
   శ్రీమతి వీరా పిట్టంపల్లి, కుమారి ఉషా మునికొట్ల, శ్రీ లక్ష్మీనారాయణ తంగిరాల, శ్రీ దుర్గాప్రసాద్ చలికొండ; తబలా: చి|| ప్రశాంత్ కొచ్చెర్లకోట, ఏకార్డియన్: చి|| శరత్ మునికొట్ల.
7. నెమలి నృత్యం:
   కుమారి భవాని రావణన్
8. శివకైవారం:
   కుమారి భారతి చిమ్మిరి
9. అలరిప్పు:
   కుమారి దేవిక ఉమాశంకర్
10. హంస నృత్యం:
    కుమారి రేణుక ఉమాశంకర్
11. ఎన్నిక ఫలితాలు
12. నాటిక: "సుబ్బారావు కాపురం" - రచన: బాబు.
    సుబ్బలక్ష్మి: శ్రీమతి సుజాతా
    సుబ్బారావు: శ్రీ శాస్త్రి మలపాక; రామ్మూర్తి: శ్రీ రామకృష్ణ చలికొండ; గురునాథం: చి. ప్రశాంత్ కొచ్చెర్లకోట; ఆంజనేయులు, అవతారం: చి|| హరి బెజవాడ; దర్శకత్వం: శ్రీమతి విజయ చలికొండ
13. వందన సమర్పణ: శ్రీ రామ్. ఏ. మంచి
14. విందు భోజనము.

DONATION: ADULT MEMBER $5; ADULT NON-MEMBER $6; CHILDREN(5-18 yrs.) & STUDENTS WITH ID $3.

Directions: On 287 North Exit to South Randolphville Rd.-Make right-First light left turn (New Vrunswick Rd.)- 3/4 mile becomes Hoes Lane - Fifth or Sixth light make right at Piscataway clinic onto Park Avenue - First right onto Witherspoon St. - School on right. On 287 South take Possumtown Rd. exit -right after ramp - First Light left on Centennial Avenue- Next light right onto Hoes Lane - 5th or 6th Light right onto Park Avenue-First right onto witherspoon St. - School is on right after $\frac{1}{4}$ mile.
Verrazano-Narrows Bridge to 278W to 440S to Outerbridge Crossing to 287 N. Lincoln or Holland Tunnel to NJTP South to Exit 10 to 287 N. GSP S to exit 130 (1 S) to 287 N.
GSP North to 287 North. and follow above directions.